

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఐపిఎల్ షెడ్యూల్ విడుదల



సంపుటి : 14 | సంచిక :87 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 27-03-2026 | పేజీలు :12 | వెల :03/-


## 'మిట్టల్'తో స్నేహం విశాఖ 'ఉక్కు'కు ద్రోహం



గ్రేటర్ విశాఖ బ్యూరో : కడపలో స్టీల్‌ప్లాంట్ కావాలని ప్రజలు కోరుతున్నా అక్కడ నోచుకోలేదు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రై'వేటు' నుంచి తప్పించాలని కార్మికులు ఐదేళ్లుగా మొరపెట్టుకుంటున్నా సర్కారు పట్టించుకోవడం లేదు. కానీ, అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ప్రజలు, రైతులు కోరకుండానే ప్రైవేటు ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీని లోగుట్టు, చెబుతున్న మాటలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నెల 23న చందనాడ రెవెన్యూ మిట్టల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ప్రైవేటు ప్లాంట్ గురించి గొప్పలు చెప్పారు. ప్రభుత్వ రంగంలోని విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కంటే ప్రైవేట్ రంగంలో నిర్మించే ఉక్కు పరిశ్రమ కోసం ఇంత తపన దేనికన్న చర్చ అంతటా సాగుతోంది. మిట్టల్ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కును పోరాటాలు చేసి సాధించుకుంటే, అంతకంటే పెద్దదైన ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ చెప్పుకొచ్చారు. అయితే, మిట్టల్ ప్లాంట్ కోసం భూములు త్యాగం చేసిన తమ్మయ్యపేట, మూలపర్ర, పాటిమీద, చందనాడ గ్రామాల నిర్వాసితుల పునరావాసం, ఆర్థిక ప్యాకేజీ గురించి మాత్రం ప్రస్తావించలేదు. దేశంలోనే కాదుడ ప్రపంచంలోనే ఆర్సెలార్ మిట్టల్ నెంబర్ వన్ అయిపోతుందని చంద్రబాబు కితాబిచ్చారు. 2028 డిసెంబరు నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుందని తెలిపారు.

## అమరావతికి చట్టబద్ధతకు తీర్మానం



పిఎన్‌జి వినియోగదారులకు సబ్సిడీ పొడిగింపు. కోచింగ్ సెంటర్ల నియంత్రణ కోసం బిల్లు. కేబినెట్ నిర్ణయాలు.రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో అమరావతికి చట్టబద్దత కల్పించేందుకు వీలుగా ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్-5ను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించారు. దీనికోసమే శనివారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వివరించిన రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి విభజన చట్టం సెక్షన్-5లోని సబ్ సెక్షన్-(2)లో అమరావతి వద్ద అనే పదాన్ని చేర్చాలని, సెక్షన్-5 వివరణకు అమరావతి అనగా ఏపి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్‌డిఎ)చట్టం-2014 కింద నోటిఫై చేసిన రాజధాని నగర ప్రాంతాలు కలిసి ఉంటాయి' అనే పదాలను చేర్చాలని నిర్ణయించినట్లు చెప్పారు. నిబంధనల ప్రకారం అన్ని కోచింగ్ సెంటర్లు రిజిస్ట్రేషన్ తప్పనసరి చేసుకోవాలని వెల్లడించారు. దీపం-2 పథకం కింద ఎల్‌పిజి కనెక్షన్ లబ్ధిదారులకు అందుతున్న విధంగానే ఇక నుంచి పిఎన్‌జి కనెక్షన్ వినియోగదారులకు కూడా సమానమైన సబ్సిడీని వర్తింపచేస్తామన్నారు. హైకోర్టు ప్రతిపాదించిన విధంగా 96 కొత్త కోర్టులు ఏర్పాటు చేయడానికి, అవసరమైన 1730 పోస్టులు సృష్టించడానికి ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు.

## ముడి సరుకుల కొరత



భారత పరిశ్రమకు గడ్డుకాలం. రసాయన, ఉక్కు, వస్త్ర రంగాలు కుదేలు.ఎరువుల ధరలకు రెక్కలు. అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసులో తలెత్తిన ఆటంకాలు స్టీల్, అల్యూమినియం, టెక్స్‌టైల్, రసాయన రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ముడి సరుకుల రవాణా నిలిచిపోవడం, ఎల్‌పిజి, పిఎన్‌జి వంటి గ్యాస్ కొరత ఏర్పడటంతో ఉత్పత్తి వ్యయం పెరగడమే కాకుండా.. కొన్ని పరిశ్రమలు తమ ఉత్పత్తి గంటలను తగ్గించుకుంటున్నాయి. యూరప్ నుండి రావాల్సిన ఫ్లాక్స్ వంటి ముడిసరుకు నిలిచిపోవడంతో ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీలు కేవలం నెల రోజులకు సరిపడా నిల్వలతోనే కాలం వెళ్లదీస్తున్నాయి. "బెల్జియం, ఫ్రాన్స్ నుండి రావాల్సిన ముడిసరుకు ఫ్లాక్స్ కంటైనర్లు గత 20 రోజులుగా జెబల్ అలీ పోర్టులో చిక్కుకుపోయాయి. మా వద్ద కేవలం 30 రోజులకు సరిపడా స్టాక్ మాత్రమే ఉంది. మరో 10 రోజుల్లో సరఫరా పునరుద్ధరించకపోతే ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉంది" అని ఒక ప్రముఖ టెక్స్‌టైల్ బ్రాండ్ ఎగ్జిక్యూటివ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అనిశ్చితి వల్ల కంపెనీలు తమ ఉత్పత్తి గంటలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

## చర్చలు అంటూనే దాడులు



ఇరాన్ నేవీ చీఫ్ మృతి. మిత్ర దేశాల నౌకలకు హోర్ముజ్‌లో అనుమతి. సీరియస్‌గా ఆలోచించాలి అంటూ ట్రంప్ హెచ్చరికలు. టెహరాన్, వాషింగ్టన్, టెల్ అవీవ్ : ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఐదు రోజులపాటు దాడులను వాయిదా వేస్తున్నామంటూ ట్రంప్ చేసిన ప్రకటన కుట్రపూరితమని తెలిపోయింది. ఆ ప్రకటన అనంతరం కూడా ఇరాన్‌పై దాడులు కొనసాగాయి. ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో గురువారం ఆ దేశ నేవీ చీఫ్ అలీరేజా మృతి చెందారు. ఇరాన్ సెంట్రల్ సిటీ ఇష్ఫాన్ సహా ఇరాన్ వ్యాప్తంగా విస్తృతంగా దాడులు జరిపినట్లు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. అనేక ప్రాంతాల్లో ఇరాన్ మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్లు మిలటరీ ప్రకటన వెలువడింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు రవాణాకు అత్యంత కీలకమైనదిగా భావించే హోర్ముజ్ జలసంధి మార్గంలో సాగే నౌకలకు టోల్ ఫీజు విధించే అంశంపై ఇరాన్ పార్లమెంట్ కసరత్తు చేస్తోంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్సుకి అత్యంత సన్నిహితమైన ది ఫార్స్, తస్నిమ్ వార్తా సంస్థలు ఈ మేరకు కథనాలు ఇచ్చాయి.

## 'క్యాన్సర్‌ను ముందే గుర్తిస్తే నివారణ సులభం'



సూర్యాపేట, మార్చి 26 : క్యాన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే నివారణ సులభమని అలా గుర్తించేందుకు వీలుగా కీ.శే.కొంగరి భవాని, ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత కొల్లు మధుసూదన్ రావు, కొంగర భవాని ట్రస్టు చైర్మన్ కొంగర రామచంద్రరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ఎంఎస్ఆర్ కిడ్జ్ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో క్యాన్సర్ అనేది ప్రతి ఒక్కరిలో ప్రమాదకరంగా మారిందని దీన్ని త్వరగా గుర్తించకపోవడం, చివరి దశల్లో గుర్తించడంతో రోగ నిరోధక శక్తి తగ్గి చికిత్స చేసినా ప్రయోజనం లేకుండా ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. తొలి దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే చికిత్స సులభమై ప్రాణాపాయం నుంచి భయటపడవచ్చన్నారు. అలాంటి క్యాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి హెచ్ ఓడి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ కు చికిత్స అందించడం జరుగుతుందన్నారు.

## రాజకీయ నిధుల్లో బిజెపిదే అగ్రస్థానం




న్యూఢిల్లీ : జాతీయస్థాయిలో ఇతర రాజకీయ పార్టీల కంటే భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి అధిక మొత్తంలో విరాళాలు వచ్చాయి. 2024-25 సంవత్సరంలో ఇతర పార్టీలతో పోలిస్తే పది రెట్లు అధికంగా ఈ విరాళాలు అందుకున్నట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25లో జాతీయ పార్టీలకు అందిన విరాళాలు 161శాతం పెరిగాయి. ఇందులో పాలక బిజెపిదే అగ్ర స్థానంగా వుంది. జాతీయ స్థాయిలో ఇతర రాజకీయ పార్టీలన్నీ అందుకున్న మొత్తాల కంటే పది రెట్లు పైనే బిజెపికి విరాళాలు వచ్చాయని ఎడిఆర్ నివేదిక వివరించింది.

## యువత ప్రతిభనే భారత దేశ బలం




సమ్మిట్‌లో జూపల్లి రాము భారత మానవ వనరుల శక్తి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నదని మైహోమ్ గ్రూప్ వైస్ చైర్మన్ జూపల్లి రాము తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం 'పాలీ క్రైసిస్' వంటి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారత్ మాత్రం స్థిరంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. భారత మానవ వనరుల శక్తి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నదని మైహోమ్ గ్రూప్ వైస్ చైర్మన్ జూపల్లి రాము తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం 'పాలీ క్రైసిస్' వంటి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారత్ మాత్రం స్థిరంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. మార్చి 23, 24వ తేదీల్లో ప్రముఖ టీవీ నెట్‌వర్క్ నిర్వహించిన ప్రతిష్టాత్మక 2026 సమ్మిట్‌లో మైహోమ్ గ్రూప్ వైస్ చైర్మన్ జూపల్లి రాము ప్రసంగం అందర్నీ ఆకర్షించింది. ఈ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన హృదయపూర్వక స్వాగతం పలికారు. అనంతరం జూపల్లి రాము మాట్లాడుతూ.. దేశ యువతపై ప్రపంచానికి పెరుగుతున్న నమ్మకం, ప్రజాస్వామ్యం, జనాభా శక్తి, వైవిధ్యం వంటి అంశాలు భారత దేశానికి బలాలు అని స్పష్టం చేశారు. ప్రస్తుతం భారత్ సుమారు 7 శాతం వృద్ధిరేటుతో ముందుకు సాగుతూ, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా దూసుకెళ్తోందని తెలిపారు. డిజిటల్ మౌలిక సదుపాయాలు, యువతకు అందుతున్న అవకాశాలు దేశాన్ని ప్రత్యేకంగా నిలబడుతున్నాయని చెప్పారు.

## ట్రాన్స్‌జెండర్ల బిల్లుకు రాజ్యసభ ఆమోదం



న్యూఢిల్లీ :ప్రతిపక్షాల నిరసనల మధ్యనే ట్రాన్స్‌జెండర్ల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లును రాజ్యసభ బుధవారం ఆమోదించింది. లోక్‌సభ మంగళవారం ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేసింది. ఈ బిల్లులోని నిబంధనలు థర్డ్ జెండర్ వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే రీతిలో వున్నాయంటూ ప్రతిపక్షాలు నిరసించాయి. సెలక్ట్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశాయి. కాగా ప్రతిపక్షాలు చేసిన విమర్శలను, వ్యాఖ్యలను కేంద్రం తిప్పికొట్టింది. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకే ప్రభుత్వం కట్టుబడి వుందని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ సభలో చెప్పారు.

## కల్లూరు అర్బన్ : 32వ వార్డులో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుల పూజా కార్యక్రమం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు అర్బన్ పరిధిలోని 32వ వార్డు పరిధిలోని "శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం" వద్ద గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమం జరిగింది. ఆలయ ధర్మకర్త చిలుకూరి సత్యవీర ప్రతాప్ ఆహ్వానం మేరకు వైఎస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీరామ జయరామ జయజయరామ అఖండ భజన మరియు హోమం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వీరు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 32వ వార్డు మాజీ కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, 28వ వార్డు మాజీ కార్పొరేటర్ నారాయణరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ అక్కిమి హనుమంతరెడ్డి, పందిపాడుకు చెందిన ఆదినారాయణరెడ్డి, ముజఫర్ నగర్ మధుసూదన్ రెడ్డి, దాసరి మోహన్, శ్రీను, నాయకంటి సుందరంలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ధార్మిక వాతావరణంలో ఘనంగా ముగిసింది.?

## గంగావతి నగర్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

ఉత్సవాల్లో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్లూరు అర్బన్ 32వ వార్డు గంగావతి నగర్‌లోని శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్, సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం రాముడు చూపిన ధర్మ మార్గం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. భక్తులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజిలకు కొరత లేదు : పెట్రోలియం శాఖ

పల్లె వెలుగు

న్యూఢిల్లీ : పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌లో గ్యాస్ సంక్షోభం ఏర్పడింది. గ్యాస్ కొరత వల్ల వ్యాపారాలు, ప్రధానంగా హోటళ్లు మూతపడ్డాయి. గృహ వినియోగదారుల సమస్య అయితే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గ్యాస్ కంపెనీల వద్ద సిలిండర్ల కోసం జనాలు బారులుతీరుతున్నారు. ఈ నేపథ్యంలో భారతదేశ ఇంధన సరఫరా పూర్తిగా సురక్షితంగా, స్థిరంగా ఉందని పెట్రోలియం మంత్రిత్వశాఖ గురువారం స్పష్టం చేసింది. దేశంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ ఎల్‌పిజి గ్యాస్ కొరత లేదని పెట్రోలియం మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రస్తుతం అన్ని రిటైల్ దుకాణాలు తగినంత సరఫరాలతో సాధారణంగా పనిచేస్తున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజిల కొరత ఉందనేది తప్పుడు సమాచారం. ఇలాంటి భయాందోళనలను సృష్టించే కథనాలు పూర్తిగా నిరాధారమైనవి. పౌరులు అధికారిక వర్గాల సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, వదంతులు వ్యాప్తి చేయకుండా ఉండాలని మంత్రిత్వశాఖ సూచించింది.

# ద్విచక్ర వాహన చోదకులకు పొంచి ఉన్న 'బ్రాకియల్ ప్లెక్సస్' ముప్పు

చేయి పడిపోతే కుంగిపోవద్దు.. అత్యాధునిక 'మైక్రో సర్జరీ'తో పునర్జీవం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



నేటి వేగవంతమైన ప్రపంచంలో బైక్ ప్రమాదాలు ఎందరో యువత జీవితాల్లో చీకట్లు నింపుతున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు దక్కినా, చేయి పడిపోయి (పక్షవాతంలా) జీవితాంతం అశక్తులుగా మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం మెడ నుంచి చేతికి వెళ్లే 'బ్రాకియల్ ప్లెక్సస్' నరాలు దెబ్బతినడమే. ఈ తీవ్రమైన సమస్యపై అవగాహన కల్పించేందుకు యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) ప్రముఖ ప్లాస్టిక్ అండ్ రికన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ పి. ప్రకాష్ గురువారం కర్నూలు యశోద హాస్పిటల్ లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఏమిటీ బ్రాకియల్ ప్లెక్సస్ ఇంజూరీ? మన మెడ భాగం నుంచి చేతి చివర వరకు కదలికలను, స్పర్శను అందించే నరాల సమూహాన్ని 'బ్రాకియల్ ప్లెక్సస్' అంటారు. బైక్ పై నుంచి పడిపోయినప్పుడు మెడ, భుజం మధ్య భాగం తీవ్రంగా లాగబడటం వల్ల ఈ నరాలు తెగిపోవడం లేదా నలిగిపోవడం జరుగుతుంది. ఫలితంగా: భుజం నుంచి చేయి వరకు పూర్తిగా కదలికలు కోల్పోవడం. చేతిలో స్పర్శ లేకపోవడం, చేయి మొద్దుబారిపోవడం. రోజువారీ పనులు చేసుకోలేక ఇతరులపై ఆధారపడటం. నిర్లక్ష్యం వద్దు.. ఫిజియోథెరపీయే పరిష్కారం కాదు! చాలామంది బాధితులు చేయి పడిపోగానే కేవలం ఫిజియోథెరపీతోనే నయమవుతుందని భావించి విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారని డాక్టర్ ప్రకాష్ హెచ్చరించారు. "నరాలు తీవ్రంగా దెబ్బతిన్నప్పుడు (ఏజూవ 3, 4, 5 ఇంజూరీస్) కేవలం వ్యాయామంతో నరం తిరిగి అతుక్కోదు. దీనికి సర్జరీయే ఏకైక మార్గం. ఆరు నెలల నుంచి తొమ్మిది నెలల లోపు శస్త్రచికిత్స చేయించుకుంటే కోలుకునే అవకాశాలు 90% పైగా ఉంటాయి. ఏడాది దాటితే ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉండవు," అని ఆయన స్పష్టం చేశారు. వరంలా మారిన 'మైక్రో సర్జరీ' వైద్యరంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల వల్ల ఇప్పుడు పడిపోయిన చేతికి తిరిగి ప్రాణం పోయవచ్చని డాక్టర్ వివరించారు. నరాల మార్పిడి: శరీరంలోని ఇతర పనికిరాని నరాలను లేదా పక్కనే ఉన్న ఆరోగ్యకరమైన నరాలను తీసుకుని దెబ్బతిన్న చోట అమర్చడం ద్వారా చేతికి తిరిగి కదలికలు తీసుకురావచ్చు. కండరాల మార్పిడి: అవసరమైతే కండరాలను మార్చడం ద్వారా చేతి పట్టును తిరిగి సాధించవచ్చు. త్వరితగతిన రికవరీ: సర్జరీ తర్వాత నిపుణుల పర్యవేక్షణలో ఉండే వ్యాయామాల ద్వారా బాధితులు తిరిగి తమ వృత్తి పనుల్లో నిమగ్నం కావొచ్చు. "బాధితుల్లో భరోసా నింపడమే మా లక్ష్యం. సరైన సమయంలో, సరైన సర్జన్ వద్ద చికిత్స పొందితే వైకల్యం నుంచి విముక్తి పొందవచ్చు." డాక్టర్ పి. ప్రకాష్, బ్రాకియల్ ప్లెక్సస్ సర్జన్. జాగ్రత్తలు ఇవే.. అతివేగం వద్దు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ప్రమాదం జరిగిన వెంటనే చేతిలో స్పర్శ లేకపోయినా, కదలిక తగ్గినా వెంటనే నిపుణులైన 'బ్రాకియల్ ప్లెక్సస్ సర్జన్'ను సంప్రదించాలి. ఎముకల డాక్టర్‌తో పాటు నరాల పనితీరును కూడా పరీక్షించుకోవడం ముఖ్యం. సందేశం: వైకల్యం శాపం కాదు.. సకాలంలో చేసే వైద్యం ఒక వరం.

నాగేంద్రుడు కర్నూలు బ్యూరో
9490974408

# గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు ఉపాధిని దూరం జి రాంజీ పథకాన్ని వ్యతిరేకిద్దాం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ పిలుపు .

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



కేంద్ర ప్రభుత్వం గ్రామీణ వ్యవసాయ కూలీలకు దూరం చేసే జిరాంజీ పథకాన్ని వ్యతిరేకిస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పాత చట్టాన్ని కాపాడుకునేందుకు గ్రామీణ ఉపాధి కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్షుడు డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. మాట్లాడుతూ భారతదేశంలో పేదరిక నిర్మూలనకు, వలసల నివారణకు వెన్నెముకగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తన కొత్త విధానాలతో బలహీనపరుస్తోందని ముఖ్యంగా నిధుల కేటాయింపులో చేసిన మార్పులు గ్రామీణ కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని . గతంలో ఈ పథకం కింద కూలీలకు కనీసం 100 రోజుల ఉపాధి హామీ ఉండేదని, మొత్తం వ్యయభారంలో 90 శాతం వరకు కేంద్రం భరించేదని దీంతో రాష్ట్రాలపై ఆర్థిక ఒత్తిడి తక్కువగా ఉండి పనులు వేగంగా జరిగేవ జరిగేవని. కరువు కాలంలో ఈ పథకం కూలీలకు రక్షణ కవచంలా పనిచేసిందన్నారు. కేంద్రం తన వాటాను 60 శాతానికి తగ్గించి... రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం ఆందోళనకరమని. ఇప్పటికే అప్పుల్లో మారుకుపోయిన రాష్ట్రాలకు ఇది మోయలేని భారమని, దాంతో పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని నిధుల కొరత కారణంగా గ్రామాల్లో పనుల సంఖ్య తగ్గిపోవడంతో పాటు కూలీలకు పని దినాలు తగ్గుతున్నాయని, వేతనాల చెల్లింపులో తీవ్రమైన జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు మళ్లీ పెరిగే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఒకవైపు నిత్యావసర ధరలు పెరుగుతుండగా, మరోవైపు కూలీలకు అందాల్సిన ప్రభుత్వ సహాయం తగ్గించడం అన్యాయమని, కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకుంటోందని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినక ముందే నిధుల విడుదలపై చర్చించాలని . పాత, విధానంలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# వైద్య విద్యను అమ్మకానికి పెట్టొద్దు

పులివెందుల వైద్య కళాశాల సందర్శనలో అఖిలపక్ష పార్టీల నాయకులు

కడప ప్రతినిధి : పల్లె వెలుగు



పిపిపి పేరిట ప్రభుత్వ వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేయడం తగదని, భవిష్యత్‌లో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకుని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని అఖిలపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ కేంద్రంలోని మెడికల్ కళాశాలను ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా "పేదలకు వైద్య విద్యను దూరం చేయొద్దు, రాజకీయ కక్షలు, కార్పణ్యాలతో పులివెందుల వైద్య కళాశాలను నిర్వీర్యం చేయొద్దు, పిపిపి వద్దుడ ప్రభుత్వమే ముద్దు" అనే నినాదాలతో పులివెందుల మెడికల్ కళాశాల ప్రాంగణం నుంచి కళాశాల చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మెడికల్ కళాశాల ముఖద్వారం ఎదుట జనచైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణ్‌రెడ్డి, ప్రభుత్వ కళాశాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆలా వెంకటేశ్వరరావు అధ్యక్షతన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్.జగన్, ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి పట్ల వ్యతిరేకత ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి గానీ, పులివెందుల మెడికల్ కళాశాల నిర్వహణపై చూపించడం హాస్యాస్పదమన్నారు. పులివెందుల, మార్కాపురం, ఆదోని, పిడుగురాళ్ల, అరకు వంటి వెనుకబడిన ప్రాంతాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. పిసిసి అధికారి ప్రతినిధి తులసిరెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి సర్కారుకు పులివెందుల, కడప జిల్లా, రాష్ట్రం మీద కక్షతో వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. ప్రొఫెసర్ రామచంద్రయ్య, సోషల్ ఆక్టివిస్ట్ డాక్టర్ వసుంధర, బిసి సంఘం నాయకులు రమణ మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై కక్షతో రాయలసీమపై వ్యతిరేక చర్యలు తీసుకోవడం తగదన్నారు.

# ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ పెద్ద మాతంగి సాయిబాబా వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ సీనియర్ వైసీపీ నాయకుడు పెద్ద మాతంగి సాయిబాబా మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పెద్ద మాతంగి రవి తల సేమియా చిన్నారులకు మరియు గర్భిణీ మహిళల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని రక్తదానం చేసిన యువకులను అభినందించి వారికి సర్టిఫికెట్లను అందజేశారు... ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, నంద్యాల జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా వైసిపి సెక్రెటరీ శివనాగిరెడ్డి, ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్స్ మున్నయ్య, కన్నమ్మ,పి ఎం రవి,వైసిపి నాయకులు జాకీర్ హుస్సేన్ కిరణ్ కుమార్,పద్మశ్రీ సుబ్బరాయుడు , తిమ్మరాజు, శేఖర్, బాబు,శ్రీను మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సహాయ సేవా కేంద్రం ప్రారంభించిన జమాఆతె ఇస్లామి





ఏపిలో ఓట్ల గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, సేవా కేంద్రం సద్వినియోగం చేసుకోండి -- సమద్,.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణా లేదా స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ సవరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏప్రేల్ నుండి అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం తరుపున ప్రస్తుతానికి ఈ ప్రక్రియపై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించలేదు. సర్ ఓటు సవరణకు 2002 సంవత్సరం ప్రమాణికంగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సామాన్య ప్రజానీకం, పేద, నిరాక్షస్యత వల్ల ఓటర్లు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జమాఆతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ తన వంతుగా ప్రజలకు అవగాహన కల్గించే 2002 ఓటర్ లిస్టులో తమ ఓటు గుర్తించి ప్రిజినీ చేయించుటకు సహాయం చేస్తుంది. ఈ నేపథ్యంలో నంద్యాల అంటి కోట మస్జిద్ లో సహాయక కేంద్రాన్ని స్థానిక జేఐహెచ్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ లాంఛనంగా ప్రారంభించారు. ముస్తాఖ్ అహ్మద్, సాజిద్ హుసేన్, ఆరీఫ్, అహమ్మద్ యువకులు తమ ల్యాప్ ట్యాప్ లో ఇంటి నెం, ఓటర్ ఐడి ద్వారా ఓటర్ల లిస్టు లో పేర్లు గుర్తిస్తున్నారు. తద్వారా స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్ (బియల్ఒ) కు మ్యాపింగ్ లో సులభతరం అవుతుంది. ఈ సంధర్భంగా సమద్ మాట్లాడుతు తమ సమయం వెచ్చించిన యువతకు అభినందిస్తు, ఆదివారం వరకు కొనసాగే 'సర్' ఓటు సవరణలో ప్రజలు సేవలు పొందవచ్చని ఆహ్వానించారు. మొదటి రోజు మూడొందల మంది తమ సేవలు సద్వినియోగం చేసుకోవడం శు భసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో జమాత్ జిల్లా బాధ్యులు హాఫీజ్ జమాన్, సి. యం. జకరియా, ఇమాం హాఫీజ్ హబీబుల్లాహ్, అబ్బాస్ అలీ, అబ్దుల్ రషీద్, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పారిశ్రామిక చరిత్రలో 'స్వర్ణ యుగం'.. ఉత్తరాంధ్రకు 'ఉక్కు' భరోసా



1.36 లక్షల కోట్ల పెట్టుబడితో అనకాపల్లిలో 'ఆర్సెలర్ మిట్టల్' శంకుస్థాపన

లక్ష మంది యువతకు ఉపాధి కల్పించే 'మహా యజ్ఞం' ప్రారంభం: కమ్మరి పార్వతమ్మ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేలా, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ అనకాపల్లి జిల్లాలో ప్రపంచ స్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన జరగడం చారిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. సోమవారం నాడు కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వారి చేతుల మీదుగా జరిగిన ఈ శంకుస్థాపన రాష్ట్ర ప్రగతిలో మరో మైలురాయి అని ఆమె కొనియాడారు.దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్సుమారు ₹1,35,964 కోట్లకు పైగా పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటిగా ఇది నిలవనుంది. కేవలం ఒక పరిశ్రమగానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తును మార్చే లి'ఉపాధి యంత్రం'లిగా ఈ ప్లాంట్ పని చేయనుందని ఆమె అన్నారు.ప్రాజెక్టు ప్రత్యేకతలు:ఉపాధి విప్లవం: ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.అత్యాధునిక మౌలిక వసతులు: ₹1,192 కోట్లతో జాతీయ రహదారుల అనుసంధానం, నాలుగు వరుసల రహదారి నిర్మాణం.పోర్ట్ కనెక్టివిటీ: స్టీల్ ప్లాంట్‌తో పాటు 50 మీూూ సామర్థ్యంతో ప్రత్యేక 'క్యాప్టివ్ పోర్ట్' నిర్మాణం.రెండు దశల్లో ఉత్పత్తి: మొదటి దశలో 7.3 మీూూ, రెండో దశ పూర్తయ్యే సరికి 10.5 మీూూ ఉక్కు ఉత్పత్తి.కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనంప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి నాయకత్వంపై ఉన్న నమ్మకమేనని పార్వతమ్మ తెలిపారు. మంత్రి నారా లోకేష్ తన ప్రత్యేక కృషితో తక్కువ కాలంలోనే అనుమతులు మంజూరు చేయించి, "జీశీఎం ఖీఱతీర్" విజన్‌తో ఈ మెగా ప్రాజెక్టును పట్టాలెక్కించడం అభినందనీయమన్నారు.విశ్వబ్రాహ్మణులకు కొత్త అవకాశాలు ఈ భారీ ప్రాజెక్టు రాకతో ఉత్తరాంధ్ర పారిశ్రామిక హబ్‌గా మారడమే కాకుండా, స్థానికంగా ఉన్న ఎంఎస్ఎంఈలు (మీూవీజుం) మరియు వృత్తి పనివారలకు, ముఖ్యంగా విశ్వబ్రాహ్మణులకు పారిశ్రామిక రంగంలో కొత్త అవకాశాలు లభిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. 2030 నాటికి ఈ ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం ద్వారా విశాఖ నగరం రాష్ట్ర ఆర్థిక రాజధానిగా మరింత పటిష్టం కానుందని ఆమె పేర్కొన్నారు. కమ్మరి పార్వతమ్మచైర్‌పర్సన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్.

# కల్తీ ఆహారం పై తనిఖీలు.. ప్రజారోగ్యం కాపాడండి

హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్‌పై ఆకస్మిక తనిఖీలు చేయండి-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్తీ ఆహారం పై తీవ్ర తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆహార భద్రత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, వీధి వ్యాపార కేంద్రాల్లో క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. "నిరంతర నిఘా ఉంటేనే కల్తీ రహిత జిల్లాగా కర్నూలును తీర్చిదిద్దవచ్చు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలి" అని అన్నారు. మూడు నెలల్లో పూర్తి తనిఖీలు జిల్లాలోని అన్ని ఫుడ్ స్టాల్స్‌పై తనిఖీలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, రాబోయే మూడు నాలుగు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అసలు–నకిలీ ఆహార పదార్థాలు గుర్తించేలా పట్టిక రూపంలో సమాచారం సిద్ధం చేయాలన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో డెమోలు ఏర్పాటు చేసి అవగాహన పెంచాలి. జూన్ నుంచి పాఠశాలల్లో విస్తృతంగా చేపట్టాలని సూచించారు. వీధి ఆహారం, రెస్టారెంట్లలో అక్రమాలు ఆపాలి. రెస్టారెంట్లలో బిర్యానీలో కలర్ కలపడం, అమ్మకానికి సరిపోని చికెన్‌ను ఫ్రిజ్‌లో పెట్టి మళ్లీ వేడి చేసి ఇవ్వడం, వాడిన నూనెను మళ్లీ వాడటం, స్ట్రీట్ ఫుడ్ గోబీలలో కలర్, చైనీస్ సాల్ట్ వాడటం వంటి అక్రమాలు ఆపాలని హెచ్చరించారు. ప్రజారోగ్యమే పరమావధి అని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజా గోపాల్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కూర్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి దివ్యాంగ క్రీడా విజేతకు సత్కారం

దివ్యాంగ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం: డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

షాట్ పుట్ లో జాతీయస్థాయిలో రజత (సిల్వర్ మెడల్) పతకం సాధించిన గౌతమ్. అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి జాతీయ స్థాయి కోచింగ్ కు ఎంపికైన గౌతం.ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ భువనేశ్వర్ లో ఉన్న కళింగ స్టేడియంలో జరిగిన 24వ జాతీయ పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తరపున పాల్గొన్న నంద్యాల జిల్లా రుద్రవరం గ్రామానికి చెందిన గౌతమ్ షాట్ పుట్ క్రీడా విభాగంలో సిల్వర్ మెడల్ (రజత పతకం) సాధించిన సందర్భంగా గురువారం స్థానిక నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో, నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌతమ్ ను శాలువా, బహుమతులతో ఘనంగా సత్కరించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రమణయ్య, లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ సుధాకర్ రెడ్డి పాల్గొని గౌతమ్ ను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ, సోమేశుల నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు చెందిన దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ గత నెల నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో స్వర్ణ పతకం సాధించి జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొని రజత పతకం సాధించడం ప్రశంసనీయమన్నారు. అంతర్జాతీయ పోటీలలో దేశం తరఫున పాల్గొనడానికి బెంగళూరులో ఉన్నతస్థాయి శిక్షణ కోసం గౌతమ్ ఎంపిక కావడం విశేషం అన్నారు. గౌతమ్ అంతర్జాతీయ దివ్యాంగ క్రీడలలో దేశానికి పతకం సాధించి భారత దేశానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తమ సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. క్రీడలలో ఆసక్తి ఉన్న దివ్యాంగులు దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదిస్తే తగిన విధంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ సుధాకర రెడ్డి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రమోహన్, నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నయ్య, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మేడం చంద్రశేఖర్, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి: బీఎస్పీ డిమాండ్

**సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం - జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే డిమాండ్‌పై ప్రధాన రాజకీయ పార్టీల చిత్తశుద్ధిని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రశ్నించింది. గురువారం కర్నూలులో జరిగిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. దళిత క్రైస్తవుల ప్రయోజనాల కోసం టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు చిత్తశుద్ధితో పోరాడాలని పిలుపునిచ్చారు. మతం మారినంత మాత్రాన వివక్ష పోదు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు అత్యంత బాధాకరమని అరుణ్ కుమార్ పేర్కొన్నారు. కేవలం మతం మారినంత మాత్రాన ఒక వ్యక్తి ఎదుర్కొనే సామాజిక వివక్ష లేదా అతని కులం మాయమైపోదని, సమాజం చూసే దృక్పథం అలాగే ఉంటుందని వాదించారు. మతం అనేది వ్యక్తిగత విశ్వాసమని, దాని ఆధారంగా పౌరుల హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. అట్రాసిటీ యాక్ట్ అమలుపై ఆందోళన రాష్ట్రంలో దళిత క్రైస్తవులపై కులం పేరుతో దాడులు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎస్సీ అట్రాసిటీ యాక్ట్ రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో ఈ దాడులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దళిత క్రైస్తవుల ఓట్లతో గెలిచిన నాయకులు ఇప్పుడు వారి హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించకపోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. బీఎస్పీ ప్రధాన డిమాండ్లు: రాజ్యాంగ సవరణ: 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు కల్పించిన విధంగానే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించేలా తక్షణమే రాజ్యాంగ సవరణ చేయాలి. రాజకీయ ఐక్యత: రాష్ట్రంలోని ఎంపీలందరూ ఏకతాటిపైకి వచ్చి ప్రధానమంత్రి, రాష్ట్రపతికి అధికారిక లేఖలు రాయాలి. రివ్యూ పిటిషన్: ప్రస్తుత ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి. ఈ సమస్య తక్షణమే పరిష్కారం కాకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అరుణ్ కుమార్ హెచ్చరించారు.

## బండి ఆత్మకూరులో చలివేంద్రం ఏర్పాటు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 26:**



బండి ఆత్మకూరు బస్టాండ్ లో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బొల్లవరం మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి మధు డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం రెడ్డి, కార్యదర్శి అక్బర్ తదితరులు ప్రారంభించారు. వేసవికాలంలో ఎండ వేడిమికి అలసిపోయిన బాటసారుల దాహార్తిని తీర్చేందుకు గాను ఇక మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎండల నుండి ఉపశమనం కలిగించడం, దాహార్తిని తీర్చడం చలివేంద్రం కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశం. చలువ పందిళ్ళ మధ్య మట్టికుండలలో నీరు పోయడం వల్ల సహజంగా చల్లగా ఉండటంతో పాటు ఆరోగ్యకరంగా ఉంటుంది. బాటసారులకు ఎంతో మేలు చేసే సేవా కేంద్రం చలివేంద్రం. చలివేంద్రం ఆరంభం రోజు ప్రజలకు మజ్జిగ పోసి బాటసారు లకు దాహార్తిని తీర్చారు. గ్రామ పంచాయతీలలో వేసవికాలం పూర్తయ్యేంతవరకు చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం తెలిపారు.

## మృతుని కుటుంబానికి జనసేన సహాయం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం బుక్కాపురం మజారా పుట్టుపల్లె గ్రామానికి చెందిన శ్రీను అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మండల జనసేన పార్టీ నాయకులు మారెడ్డి రామయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరిమర్శించి, అంత్యక్రియలకు రూ. 5 వేలు అందజేశారు. మారెడ్డి రామయ్య మాట్లాడుతూ.. చిన్న వయసులోనే మృతి చెందడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.జనసేన పార్టీ తరఫునుంచి తమ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జన సైనికుల సహకారంతో ఆర్థిక సహాయంగా అందజేశామన్నారు.పేదలకు ఎల్లప్పుడూ జనసేన పార్టీ అండగా నిలబడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు మిద్దె ఖాదరయ్య,కొల్లి జయపాల్, తిరుపాల్ , చిక్యాల చంద్ర,దిమ్మ దేవరాజు, దిమ్మ మధు వీర మహిళలు దీప, పూజిత , వరలక్ష్మి, మార్తమ్మ పాల్గొన్నారు.

# అగ్గిపెట్టె మీద సూక్ష్మ చిత్రాలతో రామాయణం







**నంద్యాల ప్రతినిధి. మార్చి 26 (పల్లె వెలుగు):**

నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని చిన్న అగ్గిపెట్టె మీద మైక్రో పెన్నుతో, మైక్రోబ్రష్ లతో వాటర్ కలర్స్ పెయింటింగ్స్ తో మూడు గంటల సమయంలోనే రామాయణం లోని ప్రధాన ఘట్టాలు వేసారు.కేవలం రెండు ఇంచెస్ పొడవు, రెండున్నర ఇంచెస్ వెడల్పు గల అగ్గిపెట్టె పై (ఇంచెస్ అంటే అంగుళాలు)ఆయన ఉహాలో మె దిలే రామాయణం లోని ప్రధాన అంశాలు వేసానని తెలిపారు.ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ నేను వేసిన ఈ చిత్రం లో శ్రీరాముని జననం నుండి సీతా దేవి అగ్ని పరీక్ష వరకు వుంటుంది. సాక్షాత్ శ్రీ మహావిష్ణువే త్రేత యుగంలో శ్రీరాముడిగా దశరథ మహారాజుకు, కౌసల్య కు జన్మించారు. శ్రీరాముడు సత్యవంతుడు, దయామయుడు, పురు షోత్తముడు, పరాక్రమవంతుడు, ఆదర్శ ప్రాయుడు, పితృ వాక్యపరిపాలకుడు. తండ్రి మాట కోసం 14 ఏళ్ళు వనవాసం చేసిన ఆదర్శ కుమారుడు. ఏకపత్ని వ్రతుడు. సోదరులను ఎంతో ఆప్యాయంగా చూసుకునేవాడు. ప్రజలను కన్న బిడ్డలాగ చూసుకునేవారు.శ్రీరామచంద్రుడు ధర్మ మార్గాన్ని ఆచరిస్తారు కాబట్టి అందరికి ఆదర్శప్రాయుడు. అందుకే రామాయణం గురించి ఎన్ని సార్లు విన్న, రామాయణం గురించి ఎన్ని సార్లు బొమ్మలు వేసిన తనివి తీరదు.నేను వేసిన ఈ చిత్రం లో దశరథ మహారాజుకు ముగ్గురు భార్యలు కౌసల్య, సుమిత్ర, కైకేయి వారు తమ పిల్లలైన రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులను ముద్దాడు తున్నట్లు, రామ, లక్ష్మణులు విశ్వామిత్రుని దగ్గర శిష్యరికంలో వున్నట్లు, యజ్ఞం భంగం చేస్తున్న రాక్షసులను రామలక్ష్మణులు సంహారిస్తున్నట్లు, అహల్య శాప విమోచన, రాముడు శివ ధనుస్సు విరిచినట్లు,సీతారాముల కళ్యాణం, తండ్రి దగ్గర సెలవు తీసుకొని వనవాసం వెళుతున్న రామ, లక్ష్మణ, సీతమ్మ, రాముని పాదరక్షలు తీసుకుంటున్న భరతుడు, రామునికి జింకను చూపిస్తున్న సీతమ్మ, మారు వేషంలో రావణుడు, సీతాదేవిని అపహారించి పోతున్నప్పుడు సీతమ్మ కాపాడుట కోసం జటాయువు అనే పక్షి అడ్డం వస్తే దాన్ని రెక్కలు రావణుడు నరుకుతున్నట్లు, రామునికి ప్రేమతో పళ్ళు తినిపిస్తున్న శబరి,వాలి సంహారం, సీతమ్మ జాడ కోసం హనుమంతుడు ఆకాశంలో పోతున్నట్లు, సీతా దేవి ఇచ్చిన చూడామణిని హునుమ తీసుకున్నట్లు, లంకా దహనం, కుంభకర్ణుడు, ఇంద్రజిత్తులతో యుద్ధం చేస్తున్న రామలక్ష్మణులు, యుద్ధంలో మూర్ఛ పోయిన లక్ష్మణుడు, సంజీవ పర్వతం తెస్తున్న హనుమాన్, రామ రావణ యుద్ధంలో రావణుడి సంహారం, అగ్ని పరీక్షలో మహా సాధ్వి సీతమ్మ వున్నట్లు ఇలా ఇన్ని ప్రధాన ఘట్టాలను చిన్న అగ్గిపెట్టె పై వేసాను. శ్రీరాముని మీద వున్నా భక్తితో ఈ చిత్రం వేసాను. భక్తులందరికి ఆ రామయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు. జై శ్రీరామ్... జై జై శ్రీరామ్.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో పారదర్శకత ఉండాలి: జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్





**పాణ్యం నియోజకవర్గ స్థాయిలో బి.ఎల్.ఓ లతో సుదీర్ఘ సమీక్ష**

**తప్పుల్లేని జాబితా కోసం అధికారులకు కీలక ఆదేశాలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాబోయే ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా పూర్తి చేయాలని పాణ్యం నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి మరియు కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పాణ్యం (138) నియోజకవర్గ స్థాయి అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. మ్యాపింగ్‌లో జాప్యం వద్దు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ మరియు డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ అంశాలపై జాయింట్ కలెక్టర్ ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా బి.ఎల్.ఓలతో రివ్యూ నిర్వహించారు. మ్యాపింగ్ ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై ఆరా తీస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి తప్పులకు తావులేకుండా, నిర్దేశించిన సమయంలోగా మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచనలు జారీ చేశారు. పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారుల పైన సూపర్వైజర్లు మరియు మండల స్థాయి ప్రత్యేక అధికారులను నియమించారు. ఇందులో భాగంగా: కల్లూరు ఎంపీడీవో నాగ శేషాచలారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ విష్ణుప్రసాద్ డిప్యూటీ తహసిల్దార్ (రీ సర్వే) జయశ్రీ ఎంపీడీవో ఆఫీస్ ఏవో రాజు గార్లను పర్యవేక్షక అధికారులుగా నియమించారు. పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో కల్లూరు, పాణ్యం, గడివేముల, ఓర్వకల్లు మండలాల తహసిల్దార్లు ఆంజనేయులు, శంకర్ రెడ్డి, వెంకటరమణ, విద్యాసాగర్లతో పాటు ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్లు, సూపర్వైజర్లు మరియు పెద్ద సంఖ్యలో బి.ఎల్.ఓలు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను కోరారు.

# ఆస్తి ఇవ్వలేదని తండ్రిని చంపబోయిన తనయుడు

**ఆదోని (పల్లె వెలుగు):**





ఈరోజు మధ్యాహ్నం 03.30 గంటల కాలం అప్పుడు ముద్దాయి వేణుగోపాల్, వయస్సు 35 సంవత్సరాలు తండ్రి శంకరప్ప గౌడ్,కపటి గ్రామము కు చెందిన వ్యక్తిని చాగి బస్టాండ్, ఆదోని మండలం వద్ద అరెస్టు చేయడమైనది. ఇతడు 18.02.2026 న రాత్రి తన తండ్రి అయిన శంకరప్ప గౌడు ను, ఆస్తి పంచి ఇవ్వలేదని అతని చంపాలని ఉద్దేశంతో కత్తితో దాడి చేసి గాయపరిచి అడ్డువచ్చిన తల్లిపై కూడా దాడి చేసి, తండ్రి యొక్క మెడలోని గొలుసు అతని యొక్క బుల్లెట్ బైక్, సెల్ ఫోన్ ని తీసుకొని పారిపోయాడు తర్వాత తన తండ్రి సెల్ నుండి ఫోన్ పే ద్వారా రెండు లక్ష రూపాయలు తన అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేసుకోవడం జరిగింది. ఈ రోజు ముద్దాయిని అరెస్ట్ చేసి అతని నుంచి ఆ చైన్ ని, 1,92,000 రూపాయల, బుల్లెట్, మోటార్ బైక్ ని స్వాధీనం చేసుకుని ఒంట్లో హాజరు పరిచి రిమాండ్కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# గ్యాస్ అక్రమాలకు పాల్పడితే 'కటకటాలే'.. ఏజెన్సీలపై కలెక్టర్ ఉక్కుపాదం



వెల్దుర్తి సంపూర్ణ గ్యాస్ గోడౌన్‌లో ఆకస్మిక తనిఖీ: స్టాక్‌లో తేడాల పై ఆగ్రహం

డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరిక

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

గ్యాస్ పంపిణీలో అక్రమాలకు పాల్పడుతూ, వినియోగదారులను వేధిస్తున్న గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ఆటలు సాగనిచ్చేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఐఏఎస్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని 'సంపూర్ణ ఇండియన్ గ్యాస్' గోడౌన్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తేడాలు ఉంటే నోటీసులు జారీ చేయండి: ఐూాకు ఆదేశం తనిఖీలో భాగంగా గోడౌన్ స్టాక్ రిజిస్టర్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో 6 డొమెస్టిక్, 11 కమర్షియల్ సిలిండర్లు తక్కువగా ఉండటంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. లెక్కల్లో తేడాలు ఉండటంపై ఏజెన్సీ యాజమాన్యాన్ని నిలదీస్తూ, వెంటనే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సరఫరా అధికారి (ఐూా)ని ఆదేశించారు. అలాగే గోడౌన్‌లో కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖాధికారిని ఆదేశించారు. డెలివరీ బాయ్స్‌కు జీతాలివ్వండి.. జనాన్ని పీడించొద్దు! గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల వద్ద అదనపు వసూళ్లకు పాల్పడటం వెనుక ఏజెన్సీల వైఫల్యం ఉందని కలెక్టర్ ఎత్తిచూపారు. "డెలివరీ బాయ్స్‌కు సరైన జీతభత్యాలు ఇవ్వకపోవడం వల్లే వారు ప్రజల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను పెంచుతోంది. వెంటనే వారికి సరైన వేతనాలు ఇచ్చేలా చూడాలి. ఇకపై ఎవరైనా అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా ఉపేక్షించేది లేదు," అని ఘాటుగా హెచ్చరించారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదు: భయపడవద్దు. జిల్లాలో ప్రస్తుతం 18 వేల సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ.. గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని, డొమెస్టిక్ సిలిండర్లను కేవలం వంటకు మాత్రమే వాడాలని, గీజర్లు లేదా వాహనాలకు వాడటం నేరమని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, అగ్నిమాపక శాఖ అధికారి జయసింహ, లీగల్ మెట్రాలజీ అధికారి రాముడు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య గమనిక: గ్యాస్ వినియోగదారులు ఎవరైనా అదనపు వసూళ్లపై ఫిర్యాదు చేయాలనుకుంటే సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు.

# ఏపీజీఈఏ డోన్ తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక



పల్లెవెలుగు -డోన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డోన్ తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రిలోని సంఘ కార్యాలయంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో కే. చంద్రశేఖర్ ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. నూతన కార్యవర్గ కే. చంద్రశేఖర్ నాయకత్వంలోని ప్యానెల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ప్రెసిడెంట్ గా కే. చంద్రశేఖర్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఇ చెన్నయ్య సెక్రెటరీ కే సునీల్ ట్రెజరర్ కే సురేష్ బాబు వైస్ ప్రెసిడెంట్లు ఎస్. శంషాద్ బేగం, రాఘవేంద్ర గౌడ్, నవ్యభారతి, విజయభారతి, తిప్పమ్మ సెక్రెటరీ రామచంద్రారెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ: పి. రాజేష్ మహిళా విభాగం ఎన్నిక: అదేవిధంగా ఏపీజీఈఏ మహిళా విభాగం ఎన్నికలు కూడా నిర్వహించారు. ఇందులోనూ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షురాలు ఐ. రాజేశ్వరి సెక్రెటరీ వి. అరుణకుమారి వైస్ ప్రెసిడెంట్లు శకుంతల, పి. సుజాత, రాధమ్మ, బి. శోభారాణి, ఎస్. సుజాత సెక్రెటరీలు పెద్దక్క, పరమేశ్వరి ఈ ఎన్నికల ప్రక్రియకు నంద్యాల జిల్లా చైర్మన్ శ్రీ నాగేంద్రప్ప పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఎన్నికల అధికారిగా శ్రీహరి, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి. వెంకట చక్రధర్, జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు పాల్గొని ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ తాలూకా పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన అధ్యక్షులు కే. చంద్రశేఖర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. +91 98490 47260: కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గం.

# సర్పంచుల పదవి కాలం ముగిసిన సందర్భంగా గ్రామాల సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

పాణ్యం మార్చి 26 పల్లె వెలుగు :

మండల కేంద్రంలోని వైఎస్సార్సీపీ క్యాంపు కార్యాలయంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పాణ్యం, గడివేముల మండలాలకు చెందిన వైఎస్సార్సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పీటీసీ సభ్యులు మరియు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.సమావేశం ముఖ్య ఉద్దేశ్యం సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో వారు గ్రామాల అభివృద్ధికి చేసిన సేవలను మరోసారి గుర్తుచేసుకోవడం, అలాగే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పార్టీని మరింత బలోపేతం చేసి విజయపథంలో నడిపించడం. ప్రతి సర్పంచ్,



ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గడివేముల మండలానికి చెందిన సర్పంచులు, పాణ్యం మండలానికి చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు తమ అనుభవాలను, సూచనలను కార్యకర్తలతో పంచుకున్నారు.ఈ



కార్యక్రమంలో నంద్యాల జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ మరియు జిల్లా అబ్జర్వర్ సద్దల సూర్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ సద్దల సరళమ్మ, పాణ్యం ఎంపీపీ హుస్సేన్ బి, గడివేముల జడ్పీటీసీ బీఆర్ చంద్రశేఖర్ రెడ్డి, గడివేముల ఎంపీపీ నారాయణమ్మతో పాటు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గురువారం గూడూర్ మార్కెట్ బహిరంగ వేలం కమిషనర్ ప్రకటన

గూడూరు పల్లెవెలుగు మార్చి 26



గూడూరు నగర పంచాయతి కి చెందిన రోజు వారి కురగాయాల మార్కెట్, వారపు సంత మార్కెట్, గోర్రెల మాంసము మార్కెట్, గొర్రెల కమేళ, పెద్ద పశువుల మాంసము మార్కెట్ మరియు పెద్ద పశువుల కమేళ కు సంబందించి బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు గురువారం కమిషనర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27వ సంవత్సరమునకు గాను 01.04.2026 నుండి 31.03.2027 వరకు మునిసిపల్ చట్టము 1965 ప్రకారము ఆయా మార్కెట్లకు ఫీజులు వసూలు చేసుకొను గుత్రా హక్కుల కొరకు ఈనెల 28న ఉదయం 11.00 గంటలకు నగర పంచాయతి కార్యాలయ ఆవరణములో బహిరంగ వేలము పాటలను నిర్వహించనున్నామన్నారు.వేలములో పాల్గొని వారు సంబందిత దస్తావేజులు, ఇంటి వాల్యుయేషన్ సర్టిఫికేట్ లు తీసుకొని రావాలన్నారు. వేలములకు సంబందించిన పూర్తి వివరముల కొరకు నగర పంచాయతి కార్యాలయము నందు పని వేళలలో సంబందిత అధికారిని సంప్రదించాలన్నారు.బివారపు సంత మార్కెట్ కు రూ. 5,00,000, రోజు వారి , గొర్రెల మాంసం కమేళ, పెద్ద పశువుల మాంసం మార్కెట్ రూ.1,00,000 డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో 96 కోర్టుల ఏర్పాటు

-వాటి నిర్వహణ కోసం 1730 పోస్టులకు గ్రీన్ సిగ్నల్

-సత్వర న్యాయం, పెండింగ్ కేసుల తగ్గింపు కోసం కృషి

-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

అమరావతి, మార్చి26. పల్లె వెలుగు




:రాష్ట్రవ్యాప్తంగా 2026-27 లో 96 క్రొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం న్యాయశాఖకు సంబంధించిన అంశాలకు సంబంధించి ఆమోదం లభించిన వివరాలను మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. పెండింగ్ కేసుల తగ్గింపు కోసం, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కొత్త కోర్టుల ఏర్పాటు కోసం హైకోర్టు రిజిస్ట్రార్( పరిపాలన విభాగం ) ప్రతిపాదించడం జరిగిందని, ఈ ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడం జరిగిందని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు కానున్న కోర్టులలో వివిధ స్థాయిలలో, విధి నిర్వహణ నిమిత్తం 1730 పోస్టులను సృష్టించేందుకు కూడా మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. కొత్తగా మరియు అదనంగా ఏర్పాటు కానున్న కోర్టులలో డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ స్థాయి కోర్టులు 12, సీనియర్ సివిల్ జడ్జి స్థాయి కోర్టులు 25, జూనియర్ సివిల్ జడ్జి స్థాయి కోర్టులు 59 ఏర్పాటు కానున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు.

# తాగునీటి సమస్యపై ఎంపీడీఓ భరోసా:ప్యాపిలి మండల సర్వసభ్య సమావేశం

గైర్హాజరైన అధికారులపై ఎంపీడీఓ శ్రీనివాసులు ఆగ్రహం షోకాజ్ నోటీసుల జారీకి ఆదేశం

పల్లె వెలుగు - ప్యాపిలి:



మండల కేంద్రంలోని స్థానిక పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ భారతి, ఎంపీటీసీ జయరామయ్య, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రసూల్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశం సాదాసీదాగా జరిగినప్పటికీ, ప్రజా సమస్యలపై కీలక చర్చలు జరిగాయి. నీటి సమస్యపై తక్షణ ఫిర్యాదు చేయండి: మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడిపై చర్చకు రాగా, ఎంపీడీఓ శ్రీనివాసులు స్పందిస్తూ ప్రజలకు భరోసా ఇచ్చారు. మండలంలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే ప్రజలు లేదా ప్రజాప్రతినిధులు వెంటనే ఎంపీడీఓకు గానీ, లేదా ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈకి గానీ ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి, నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై సీరియస్: మండల అభివృద్ధికి అత్యంత కీలకమైన సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎంపీడీఓ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్లక్ష్యం చేయడం సరికాదని పేర్కొంటూ, గైర్హాజరైన అధికారులందరికీ తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి: తహసీల్దార్ భారతి మాట్లాడుతూ.. మండలంలోని రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అర్జీదారులు ఇబ్బంది పడకుండా సేవలందిస్తామని తెలిపారు. ఎంపీటీసీ జయరామయ్య, అబ్దుల్ రసూల్ తమ పరిధిలోని గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. 26/3/2026రి +91 98490 47260: మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసులు.

# కొత్తూరు సుబ్బరాయుని హుండీ లెక్కింపు..12.38 లక్షలు ఆదాయం

పల్లె వెలుగు పాణ్యం.





ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపు వల్ల 12 లక్షల 38వేల 825 రూపాయలు నగదు, 523 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ఈ లెక్కింపు గత ఫిబ్రవరి 5వ తేదీ నుండి నేటి వరకు ఈ ఆదాయం సమకూరినదని, నంద్యాల డివిజన్ దేవాదాయశాఖ తనిఖీ అధికారి పి.హరిచంద్రారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, బ్యాంక్ అధికారులు, ఏఎస్ఐ రఫీ, పిసి వెంకటేశ్వరరావు, బాలాజీ సేవా సంస్థ, తిరుమల బాలాజీ సేవా సంస్థ అధ్యక్షులు శివయ్య, సీతారామిరెడ్డి సంస్థల సభ్యులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.రంగాపురంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు




**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండలం ఎస్.రంగాపురం గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి మ్యాట్ కబడ్డీ పోటీలు అత్యంత ఉత్సాహంగా జరగనున్నాయి. ఎస్ ఆర్ యూత్ మరియు గ్రామ పెద్దల సహకారంతో ఈ భారీ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. మార్చి 27వ తేదీ, మధ్యాహ్నం 1:00 గంటకు ఎస్.రంగాపురం గ్రామం, ప్యాపిలి మండలం,ఎంట్రీ ఫీజు: ₹500 మాత్రమే.పోటీలలో గెలుపొందిన జట్లకు నిర్వాహకులు భారీ నగదు బహుమతులను ప్రకటించారు.ప్రథమ బహుమతి ₹30,000 సుంకర నాగరాజు, గుడిపాడు నరసింహులు, పరమేష్ పెద వెంకటేష్ సన్స్ వారి సౌజన్యంతో).ద్వితీయ బహుమతి: ₹20,000 దేవకుంట బ్రదర్స్ – రాఘవేంద్ర, సూర్యప్రతాప్ సౌజన్యంతో తృతీయ బహుమతి ₹10,000 బండమీద సుధాకర్, సుంకర కేశవ సౌజన్యంతోనాల్గవ బహుమతి ₹5,000 శివ సాయి విద్యాసంస్థల అధినేత సురేష్, డెలి సంజీవ్ కుమార్ సౌజన్యంతోఐదవ బహుమతి: ₹3,000 తలారి మహేష్ సౌజన్యంతోనిర్వాహకులు కొన్ని కీలక నిబంధనలను విధించారు. పోటీలు మ్యాట్ కోర్టుపై జరుగుతాయని, క్రీడాకారులు తప్పనిసరిగా మ్యాట్ షూస్ ధరించాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు తమ సొంత గ్రామం తరపున మాత్రమే ఆడాలని, ఒరిజినల్ ఆధార్ కార్డు రేషన్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. ప్రో–కబడ్డీ నిబంధనల ప్రకారమే ఆట నిర్వహించబడుతుంది.సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఆసక్తి గల జట్లు ఇతర వివరాల కోసం 7013065017 9885792137 నంబర్లను సంప్రదించాలని యూత్ సభ్యులు కోరారు.

# బొమ్మలసత్రంలో అగ్నిప్రమాదం





**7 గడ్డివాములు దగ్ధం.**

**బాధితులకు అండగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం బలిజపేటలో విషాదం చోటుచేసుకుంది. పశువుల దాణా కోసం నిల్వ ఉంచిన 7 గడ్డివాములు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి వెంటనే స్పందించారు. ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన ఆయన, బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం బాధితులకు తన వంతు సాయంగా 35 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి పశువుల కోసం నిల్వ చేసుకున్న దాణా ఇలా కాలిబూడిదవ్వడం అత్యంత దురదృష్టకరమన్నారు.బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, బాధితులను తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అగ్నిప్రమాదం వెనుక ఏవైనా కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. స్థానిక వైసీపీ నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, మాధవరెడ్డిలు ముందుకు వచ్చి పశువులకు అవసరమైన దాణా అందిస్తామని హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దస్తగిరి, ఆర్టీసీ భాస్కర్ రెడ్డి, అనంతలక్ష్మి, శంకర్రెడ్డి, జాకీర్, సాయిరాంరెడ్డి, కత్తినజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వారదులు జర్నలిస్టులు





**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 26, పల్లె వెలుగు**

జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వాలకు వారదులుగా ప్రజా సమస్యలను పత్రికలలో ప్రచురించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, వారి కృషి ఎంతో అభినందనీయమని ఆళ్లగడ్డ తాలూకా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు అమీర్ బాషా, శారదా శిల్పకళా మందిరం అదినేత దురుగడ్డ రవీంద్రాచారి లు తెలిపారు. గురువారం ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి సిహెచ్ బ్రహ్మంల ఆధ్వర్యంలో స్థానిక టి ఎస్ ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ లు సంయుక్తంగా ప్రింట్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు, 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, హెల్త్ స్కీమ్, రైల్వే పాసులతో పాటు మరెన్నో సమస్యలపై పోరాటాలు చేస్తున్నామన్నారు. వీటినన్నింటిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ వారు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు శారద శిల్పకళా మందిరం అధినేత దురుగడ్డ రవీంద్ర చారి దంపతులు, ప్రముఖ మహిళా శిల్పి భువన, తాలూకా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు అమిర్ భాష ల చేతుల మీదుగా ప్రింట్ మీడియా జర్నలిస్టులను సన్మానించారు. అనంతరం వారి చేతుల మీదుగా జర్నలిస్టులందరికీ నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్, సీనియర్ విలేకరులు కేపివి సుబ్బారావు, యనమల నాగరాజు, టీవీఎస్వి ప్రసాద్, ఇస్మాయిల్ బేగ్, కిరణ్, జాఫర్, మహమ్మద్ హుసేన్, అక్రమ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కోత్తూరు సుబ్బరాయుని ఆలయంలో హుండీ లెక్కింపు




**పాణ్యం మార్చి 26 పల్లె వెలుగు:**

మండలం పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం ఉండి లెక్కింపు చేపట్టారు. దేవాలయ అర్చకులు, నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ అధికారి హరిచంద్రారెడ్డి ,ఈవో రామకృష్ణ పోలీసుల ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు.దాదాపు 50 రోజుల ఆదాయం రూ.12 లక్షల 38 వేల 825 రూపాయలు నగదు,523 గ్రాముల వెండి ఆదాయం సమ కూరిందని ఈవో రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మిలటరీ సుబ్బారెడ్డి,శివరామిరెడ్డి, అర్చకులు నారాయణ స్వామి, సురేష్ స్వామి, బ్యాంకు అధికారులు, ఏఎస్ఐ రఫీక్, బాలాజీ సేవా సంస్థ,తిరుమల బాలాజీ సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ కోర్టు బార్ అసోసియేషన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా.. సీనియర్ న్యాయవాది చింతకుంట శివరామిరెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 26 పల్లె వెలుగు**




ఆళ్లగడ్డ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది చింతకుంట శివరామిరెడ్డి 5 వ పర్యాయం ఏకగ్రీవంగా ఎంపిక అయినట్లు ఎలక్షన్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ పదవీకాలం ముగియడంతో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని కాగా అనూహ్యంగా గత ప్రెసిడెంట్ శివరామిరెడ్డి నే తిరిగి అసోసియేషన్ సభ్యులందరూ నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన అభినందన సభలో నూతన అధ్యక్షుడు శివరామి రెడ్డిని, సభ్యులను బారాసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ.. తనను ఐదవ పర్యాయం కూడా అధ్యక్షునిగా ఎన్నుకున్న న్యాయవాదులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, బార్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు నూతన బెంచి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం వీరే. ...................ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా చింతకుంట శివరామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా షాహినా బేగం, అవుకు వెంకటయ్య, కోశాధికారిగా లక్ష్మీ శ్రావణి, లైబ్రేరియన్ గా దాదా పీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాదులు బివి సుబ్బారెడ్డి, ఏపీపీ శివప్రసాదరావు, ఏ జి పి బాలగురెడ్డి, జయచంద్రా రెడ్డి, రమణయ్య, మురళి బాబు, సుధాకర్, షేక్ బాబా ఫక్రుద్దీన్ తిరుపాల్రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో జిల్లా సబ్ రిజిస్ట్రార్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 26 :**

నంద్యాల జిల్లా సబ్ రిజిస్ట్రార్ అశోక్ గురువారం బండి ఆత్మకూరు రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని దస్త్రాలు, పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఆకస్మికంగా జిల్లా సబ్ రిజిస్ట్రార్ బండి ఆత్మకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించడంతో సంబంధిత సిబ్బంది సంభ్ర మశ్చర్యాలకు గురయ్యారు. డాక్యుమెంట్ల నమోదు రిజిస్ట్రేషన్ విధానం ఫీజుల వసూలు డ్యూటీ లెక్కింపు వంటి అంశాలను గురించి కార్యాలయ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్లకు అనుసరిస్తున్న స్లాట్ విధానం అందులో ప్రయోజనాలను గురించి వాకప్ చేశారు. రిజిస్ట్రేషన్ విధానంలో సేవలలో ఎలాంటి లోపం ఉండకూడదని పారదర్శకంగా పనులు జరగాలని దళారుల ప్రమేయాలను లేకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దలార్ల ప్రక్రియ ఎక్కువగా ఉందని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విమర్శలు ఆరోపణలు రావడంతో బండి ఆత్మకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్టర్ తనిఖీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నంద్యాల జిల్లాలో స్టాంపులు రిజిస్ట్రేషన్ ల ద్వారా ప్రభుత్వానికి 1083 కోట్ల ఆదాయం వచ్చినట్లు జిల్లా రిజిస్టార్ అశోక్ తెలిపారు.

# డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం నిషేధం ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మార్చి 26 పల్లె వెలుగు**

మెదక్: జిల్లాలో పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా వాటర్ బాటిళ్లలో పోయడాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,ఒక ప్రకటన లో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందని తెలిపారు.అదేవిధంగా, ఈ మేరకు పెట్రోల్ బంక్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, తమ బంక్ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్, డీజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలనిసూచించారు.


# కోమాలోకి ఉపాధి మహిళా కూలి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 26:

ఉపాధి కూలీ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడి ఆసుపత్రి పాలైన సంఘటన వెలుగులోకి వచ్చింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన భూమా వెంకట లక్ష్మమ్మ (56) అనే మహిళ బుధవారం ఉపాధి పనికి వెళ్ళింది. పని అయిపోయిన తర్వాత ద్విచక్ర వాహనం పై వస్తూ ప్రమాదవశాత్తు వాహనంపై నుండి కిందపడి తలకు గాయమైందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే వెంకట లక్ష్మమ్మ బంధువులు ఆమెను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురువారం రాత్రి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. డాక్టర్లతో ఆమె ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్న మేరకు ఆమె పరిస్థితి విషమంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు కుళాయి స్వామి దేవిడ్ పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి భూమా వెంకటలక్ష్మి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వెంకట లక్ష్మమ్మకు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి దృష్టికి తేగా ఈ విషయంపై సమాచారం అందజేయడంలో ఫీల్డ్ అసిస్టెంట్ అజాగ్రత్త వహించాడని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏపీవో వసుధ రెడ్డి వివరించారు. గురువారం రాత్రి ఏపీవో వసుధారెడ్డి నంద్యాల ప్రభుత్వాసుపత్రి కి చేరుకొని భూమా వెంకట్ లక్ష్మమ్మ తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటలక్ష్మి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని ఏపీవో వసుధ రెడ్డి పేర్కొన్నారు.

# నాటు సారా పై ఉక్కు పాదం









డ్రోన్ కెమెరాల సహాయంతో నాటు సారా స్థావరాలపై దాడులు.. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు విస్తృత దాడులు.

ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని రూరల్ సర్కిల్ సీఐ నల్లప్ప మరియు ఎస్వి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ కుమార్ మరియు సిబ్బంది సహాయంతో ఆదోని రూరల్ సర్కిల్, ఇస్వి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్వి గ్రామ సమీపంలో ఉన్న కొండలను డ్రోన్ సహాయంతో అడుగడుగునా జల్లెడపట్టి, నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించటం జరిగింది. ఈ దాడులలో 1000 లీటర్ల ఊటను ధ్వంసం చేసి, 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఆదోని టౌను బోయగేరికి చెందిన ఉదయ్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఆదోని సబ్ డివిజన్ కు కేటాయించిన డ్రోన్ సహాయంతో, డ్రోన్ టెక్నాలజీని పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని రాబోయే రోజుల్లో అసాంఘిక కార్యకలాపాలను గుర్తించి, వాటిని పూర్తిగా అనిచివేస్తామని, చట్టపరిధిలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, నాటుసారా తయారీ దారులు సారా తయారీ చేయడం మానుకోవాలని, ఇతర ఆదాయ మార్గాలపై వారు దృష్టి పెట్టాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం తాలూకా సిఐ నల్లప్ప తెలిపారు.

# చిట్కుల్ లో శాస్త్రోక్తంగా శ్రీ సీత రామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



మార్చి 26 (పల్లె వెలుగు



భక్తులకు దర్శనం ఇచ్చిన సీతా రాములు. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు, కాలనీ వాసులు, భక్తులు. ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో నిర్మించిన శ్రీ హనుమ సమేత సీతా రామ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నులపండువగా ముగిసింది. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా, బుధవారం తెల్లవారుజాము నుండే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తాన స్వామి వారి యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన ఘట్టాలను అత్యంత వైభవంగా పూర్తి చేశారు. అలాగే వార్డు అభివృద్ధి పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా అమలు జరగాలని ఆమె సూచించారు. ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యతనిస్తూ, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపకల్పన జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. 12వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, వార్డు అభివృద్ధి కోసం అవసరమైన ప్రతీ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తూనే ఉంటానని 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత తెలిపారు. మున్సిపల్ బడ్జెట్ సమావేశం పట్టణ భవిష్యత్ అభివృద్ధికి కీలకంగా మారనున్న నేపథ్యంలో, ప్రజాసంక్షేమం కేంద్రంగా నిధుల వినియోగం జరగాలని పలువురు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా సదాశివపేట పట్టణానికి సమీపంలోని రేజింతల్ శివారులో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో స్టేడియాన్ని తొందరగా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో సదశివపేట పట్టణాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలని కమిషనర్ విన్నవించడం జరిగింది. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు మంచి నీటి కష్టాలు రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా సదాశివపేటపట్టణంలో వైకుంఠ రథాలు రెండు మాత్రమే ఉన్నాయి కావున అవి ప్రజలకు సరిపోవడం లేదని ఇంకా నాలుగు కొత్తవి కొనుగులు చేసేందుకు బడ్జెట్లో పొందు పరచాలనిఅన్నారు. అదేవిధంగా చిన్న పిల్లలు శారీరకంగా ఎదగాలంటే వారికి అవసరమగు పార్కుల రూపకల్పన చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో తోటి అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, నేత్రోన్మీలనము నిర్వహించారు. ఆలయ నిర్మాణంతో పాటు కాలనీలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నీలం మధు ముదిరాజ్ తీసుకున్న ఈ చొరవను కాలనీ వాసులు కొనియాడుతున్నారు. . విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం మూర్తులకు ప్రత్యేక కళా కుంభాభిషేకము, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించారు. మహానివేదన, మంగళ నీరాజనాల అనంతరం భక్తులకు రక్షాధారణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చిట్కుల్ పుర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్ స్టాప్ ల వద్ద ఆగని ఆర్టీసీ బస్సులు

ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు..





పాణ్యం మార్చి 26 పల్లె వెలుగు :

మండల కేంద్రంలోని డొంగు బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులు నిర్ణీత బస్సు స్టాపు ల వద్ద ఆపకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్ ఎస్ యుఐ,ఏఐఎఫ్ బి నాయకులు ప్రతాప్,వెంకటాద్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న బస్ స్టాప్ లలో బెంచులు,త్రాగునీరు మరుగుదొడ్డి సదుపాయాలు లేవని ఆర్టీసీ అధికారులకు పలుమార్లు విన్న వించుకున్న పట్టించుకోవటం లేదు నిత్యం వందల మంది ప్రయాణికులు, ఉద్యోగులు,విద్యార్థులు, నంద్యాలకు ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. బస్సులు ఆపకుండా నేరుగా వెళ్లి పోతున్నారని దీంతో గ్రామం లో ఉన్న విద్యార్థులకు, ఉద్యోగులకు, ప్రయాణికులకు గంటలపాటు బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ సంబంధిత అధికారులు బస్సులు స్టాప్ ల వద్ద ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల సౌకర్యార్థం ఎండలను దృష్టిలో పెట్టుకుని బస్సు స్టాప్ ల వద్ద చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

# నూతన తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజుకు పోరుమామిళ్ల డీలర్ల ఘన సన్మానం



పోరుమామిళ్ల మార్చి 26 (పల్లె వెలుగు

పోరుమామిళ్ల మండలానికి బదిలీపై విచ్చేసిన నూతన తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజుకు మండలంలోని రేషన్ డీలర్లు ఆత్మీయ స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. స్థానికంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీలర్లు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో గౌరవించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సేవలు వేగవంతంగా అందించడంలో తహసిల్దార్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత, సమర్థవంతమైన పంపిణీ కొనసాగేందుకు తహసిల్దార్ మార్గదర్శకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా చేరేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు స్పందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రాధాన్యమని, అధికారులుడీలర్లు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో, పరస్పర విశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి,ప్రెసిడెంట్ సగిలి గురప్ప, మస్తాన్, అల్లూరయ్య, నాగ సుబ్బయ్య, ఎం ప్రసాద్, మాబు, సావిత్రి, కరిష్మా, జయసుధ, బి ప్రసాద్, రవి, సాగర్, రాజగోపాల్, మౌలాలి, కొండయ్య, కే శ్రీనివాసులు, బి సురేష్, సుబ్బయ్య, లక్ష్మీ రావు. దాదాపు 34 మంది డీలర్లు పాల్గొన్నారు.

# చల్లగిరిగేల పుణ్యక్షేత్రం కడప గడ్డకు ఆధ్యాత్మిక కిరీటం

పోరుమామిళ్ల, మార్చి 26( పల్లె వెలుగు)



కడప జిల్లా పోరుమామిళ్ల సమీపంలో వెలసిన చల్లగిరిగేల పుణ్యక్షేత్రం ఆధ్యాత్మికతకు నిలువుటద్దంగా, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న ఈ క్షేత్రం భక్తుల విశ్వాసానికి చిరస్థాయిగా నిలిచిన పవిత్ర స్థలంగా పేరుగాంచింది. చల్లని గాలులు, సుందరమైన ప్రకృతి మధ్య కొలువైన ఈ పుణ్యధామం రమణీయ వాతావరణంతో భక్తులను ఆకర్షిస్తోంది. జనమేజయుని సంకల్ప బలం, 11వ శతాబ్దపు నిర్మాణ కౌశలంతో రూపుదిద్దుకున్న ఈ దేవాలయం శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబిస్తోంది. ఇక్కడ శ్రీ పట్టాభిరామ స్వామి ప్రత్యేక యోగముద్రలో, సుదర్శన చక్రధారిగా దర్శనమిస్తూ భక్తులకు దివ్యానుభూతిని కలిగిస్తున్నారు. ఆయన దక్షిణాభిముఖంగా కొలువై ఉండడం విశేషం. పక్కనే సీతమ్మ దివ్యమంగళ రూపంలో కాంతులీనుతుండగా, లక్ష్మణ స్వామి ధనుస్సు ధరించి భక్తుల రక్షణగా నిలుస్తున్నారు. అలాగే ఆంజనేయ స్వామి చేత తాళపత్ర గ్రంథాలను ధరించి జ్ఞానం, శక్తికి ప్రతీకగా దర్శనమిస్తుండటం ఈ క్షేత్రానికి ప్రత్యేకతను తీసుకువస్తోంది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షంలా పేరుగాంచిన ఈ చల్లగిరిగేల పుణ్యక్షేత్రం, సమస్త జనులకు ఆధ్యాత్మిక శాంతి, భక్తి పరాకాష్టను అందించే పవిత్ర స్థలంగా భక్తుల మనసుల్లో అజరామరంగా నిలుస్తోంది. బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల.

# 12వ వార్డు సమస్యలపై ప్రస్తావించిన కౌన్సిలర్ పులిమామిడి మమత

మార్చి 26 పల్లె వెలుగు)

సదాశివపేట మున్సిపాలిటీలో నిర్వహించిన 2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం మున్సిపల్ కమీషనర్ తౌటం శివాజి, మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిర్రు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పాల్గొని వార్డు ప్రజల సమస్యలను సభాదృష్టికి తీసుకెళ్లారు. పట్టణ అభివృద్ధి, ప్రజా అవసరాలు, మౌలిక వసతుల మెరుగుదలపై సమావేశంలో జరిగిన చర్చల్లో ఆమె చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 12వ వార్డులో నెలకొన్న రోడ్ల సమస్య, డ్రైనేజి ఇబ్బందులు, తాగునీటి కొరత, వీధి దీపాలు చిన్నవి కాకుండా పెద్దవి ఏర్పాటుచేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రజలకు నిత్యావసరమైన ఈ సౌకర్యాల అభివృద్ధికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని ఆమె అధికారులను మరియు మున్సిపల్ పాలకవర్గాన్ని కోరారు.అలాగే వార్డు అభివృద్ధి పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా అమలు జరగాలని ఆమె సూచించారు. ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యతనిస్తూ, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపకల్పన జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. 12వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, వార్డు అభివృద్ధి కోసం అవసరమైన ప్రతీ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తూనే ఉంటానని 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత తెలిపారు. మున్సిపల్ బడ్జెట్ సమావేశం పట్టణ భవిష్యత్ అభివృద్ధికి కీలకంగా మారనున్న నేపథ్యంలో, ప్రజాసంక్షేమం కేంద్రంగా నిధుల వినియోగం జరగాలని పలువురు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా సదాశివపేట పట్టణానికి సమీపంలోని రేజింతల్ శివారులో ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో స్టేడియాన్ని తొందరగా ఏర్పాటు చేసి ప్రజలకు




అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో సదశివపేట పట్టణాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలని కమిషనర్ విన్నవించడం జరిగింది. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు మంచి నీటి కష్టాలు రాకుండా చూడాలన్నారు. అదేవిధంగా సదాశివపేటపట్టణంలో వైకుంఠ రథాలు రెండు మాత్రమే ఉన్నాయి కావున అవి ప్రజలకు సరిపోవడం లేదని ఇంకా నాలుగు కొత్తవి కొనుగులు చేసేందుకు బడ్జెట్లో పొందు పరచాలనిఅన్నారు. అదేవిధంగా చిన్న పిల్లలు శారీరకంగా ఎదగాలంటే వారికి అవసరమగు పార్కుల రూపకల్పన చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో తోటి కౌన్సిలర్లు పాత దొడ్డి అనిత, గోపి ప్రియాంక, గారెల గౌరీ దేవి, లక్ష్మిప్రియ, లావణ్య, విశాలి, అపర్ణ పాటిల్, నాగుల మాణెమ్మ, నిఖిత, రోజా, ఉమారాణి, కుతేజ ఫాతిమ, ఎరుకల నర్సింలు, ఫణి క్రిష్ణ, సాతాని శ్రీశైలం, సోమ శేఖర్, శంకర్ గౌడ్, శజ్జి భాయ్, వాజీద్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న నంద్యాల పోలీసులు





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రతపై భరోసా కల్పించేందుకు,నేర నియంతరణ, ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు శక్తి యాప్ ఆవశ్యకతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలన్నా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు వారి సిబ్బంది మరియు శక్తి టీం బృందాలు స్కూల్లో, కళాశాలలో, ముఖ్యమైన కూడళ్లలో షాపింగ్ మాల్స్ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో శక్తి యాప్ యొక్క ఆవశ్యకతపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణకవచం “శక్తి“ యాప్ అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన శక్తి యాప్ ప్రతి మహిళ తప్పక డౌన్లోడ్ చేసుకోవాలి. శక్తియాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విపత్కర పరిస్థితులలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రక్షిస్తారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనల మేరకు, శక్తీ బృందాలచే జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, రైల్వే స్టేషన్స్, దుకాణాలు, ఇతర ప్రదేశాలలో విస్తృతంగా ప్రజలకు, మహిళలకు, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని తెలిపారు. మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ

మార్చి 26 పల్లె వెలుగు)

సంగారెడ్డి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు. అనంతరం ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత,కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి



అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం మార్క్స్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంస్కృతి ఉట్టిపడేలా డిజైన్

అసెంబ్లీ సెంట్రల్ హాల్ పనులు ప్రారంభించిన మంత్రి నారాయణ

తుళ్లూరు (గుంటూరు జిల్లా) మార్చి 26 పల్లె వెలుగు)



రాజధానిలో అసెంబ్లీ నిర్మాణంలో సెంట్రల్ హాల్‌కు సంబంధించిన ఫైలింగ్ పనులను మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ గురువారం అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, అమరావతిలో 11 లక్షల చదరపు అడుగుల్లో అసెంబ్లీ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. మూడు అంతస్తుల్లో అసెంబ్లీ నిర్మిస్తున్నామని, భవనంపైన 250 మీటర్ల ఎత్తులో టవర్ ఉంటుందని, సందర్శకులు టవర్‌పైకి వెళ్లి అమరావతి మొత్తం చూసేలా, రాష్ట్ర సంస్కృతి ఉట్టిపడేలా భవనం డిజైన్ చేశారని తెలిపారు. అసెంబ్లీ భవనాన్ని నాలుగు భాగాలుగా విభజించి నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. గత ఏడాది వర్షాలు ఎక్కువగా ఉన్నందున పనులు నాలుగు నెలలు ఆలస్యం అయ్యాయని, ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. రాజధానిలో అగ్ని ప్రమాదాలపై పోలీస్ విచారణ జరుగుతోందని మంత్రి చెప్పారు. 2014-19లో రాజధాని ప్రకటించిన తర్వాత రైతులను భయపెట్టేలా పొలాలు తగులబెట్టారని, గత ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని మంత్రి అన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మార్చి 26 పల్లె వెలుగు)

జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణాచేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసి తో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్ 1 నుండి 100% ఇసుక సరఫరా “మన ఇసుక వాహనం” ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత,కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం మార్క్స్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు,



హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు. ఇసుక అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టుబడితే బైండోవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణాను అడ్డుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్లను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు



డాక్టర్ శ్రీనివాసరావు మరియు మధు స్వామి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

అంగరంగ వైభవంగా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ పరిధిలో శ్రీరామనవమి ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం చిన్నటేకూరులోని సీతారాముల దేవాలయం మరియు ఆంజనేయస్వామి దేవాలయం నందు డాక్టర్ శ్రీనివాసరావు మరియు గ్రామ ఆంజనేయస్వామి భక్తులు మధుస్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిన్నటేకూరు గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. సీతారాముని కళ్యాణం అనంతరం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. 1972 వ సంవత్సరంలో డాక్టర్ శ్రీనివాస్ రావు తండ్రి ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడ సేద తీర్చుకోవడం జరిగింది. చిన్నటేకూరులో శ్రీ రాములవారి దేవాలయం ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. 1973 మే 17వ తేదీన ఈ ప్రాంతంలో శ్రీరాముల వారి గుడి సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు వారసత్వంగా ప్రతి ఏటా మేమే ఏర్పాట్లను చేస్తూ శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. తండ్రిగారు అనంతరం మేము మరియు మా తర్వాత మా పిల్లలు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారని డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సీతారాముల వారి కళ్యాణమనం తరం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరికీ అన్నదానం చేస్తామన్నారు. ప్రతి అమావాస్యకి అన్నదాన కార్యక్రమం ఆంజనేయ స్వామి గుడి యందు చేపడుతున్నామని మధుస్వామి మరియు డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు జరగబోయే సీతారాముల కళ్యాణానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కళ్యాణాన్ని జయప్రదం చేయవలసిందిగా డాక్టర్ శ్రీనివాసరావు, మధుస్వామి పిలుపునిచ్చారు.

# హైవేలపై ప్రాణాలే పరమావధి పోలీసులకు రోడ్డు భద్రతపై ప్రత్యక్ష శిక్షణ





**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

**ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకం: ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్**

**యాసిడ్, పెట్రోలియం ట్యాంకర్ల ప్రమాదాలపై పోలీసులకు డెమో**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రహదారి ప్రమాదాల సమయంలో తక్షణమే స్పందించి విలువైన ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగం నడుం బిగించింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డిఎస్పీ జె. బాబు ప్రసాద్ పర్యవేక్షణలో గురువారం జిల్లా పోలీసు కార్యాలయ పరేడ్ మైదానంలో హైవే మొబైల్స్ పోలీసులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక శిక్షణ మరియు డెమో నిర్వహించారు. ఆపదలో ఆపద్బాంధవుల్లా హైవే పోలీసులు ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ, జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి నిమిషాలు (గోల్డెన్ అవర్స్) అత్యంత కీలకమని పేర్కొన్నారు. గాయపడిన వారిని త్వరితగతిన ఆసుపత్రికి తరలించడం, ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడంపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రమాదకర రసాయనాలపై ప్రత్యేక అప్రమత్తత సాధారణ ప్రమాదాలతో పాటు, యాసిడ్ ట్యాంకర్లు దెబ్బతిన్నప్పుడు, పెట్రోలియం లేదా పేలుడు పదార్థాలు ఉన్న వాహనాలు ప్రమాదానికి గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోడ్డు సేఫ్టీ బృందంతో కలిసి ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. అటువంటి సమయాల్లో పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను రక్షించుకుంటూనే, ప్రజలకు నష్టం కలగకుండా ఎలా వ్యవహరించాలో వివరించారు. ఫీల్డ్‌లో పాటించాల్సిన భద్రతా సూత్రాలు: శిక్షణలో భాగంగా హైవే మొబైల్స్ సిబ్బందికి కింది నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు: హెచ్చరిక బోర్డులు: ప్రమాద స్థలానికి ముందు, వెనుక 150 అడుగుల దూరంలో రేడియం త్రిభుజాకార బోర్డులను ఏర్పాటు చేయాలి. దూరం పాటించడం: టేపరింగ్ ప్యాటర్న్ మరియు 100 అడుగుల స్పేసింగ్ పాటిస్తూ వాహనాల రాకపోకలను నియంత్రించాలి. వ్యక్తిగత భద్రత: సిబ్బంది తప్పనిసరిగా రేడియం జాకెట్లు ధరించాలి, రాత్రి సమయాల్లో బ్యాటన్లు మరియు హజర్డ్ లైట్లను వినియోగించాలి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని హైవే మొబైల్స్ సిబ్బంది, రోడ్డు సేఫ్టీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా రహదారులపై ప్రాణనష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించవచ్చని అధికారులు ధీమా వ్యక్తం చేశారు.

# 2024-25లో బిజెపికి పది రెట్లు పెరిగిన విరాళాలు



న్యూఢిల్లీ : 2024-25 విరాళాల్లో బిజెపి అత్యధిక శాతం పొందిందని, ఇతర జాతీయ పార్టీలన్నింటికీ కలిపి వచ్చిన మొత్తం కన్నా 10 రెట్లు అధికమని అసోసియేషన్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) నివేదిక గురువారం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే జాతీయ పార్టీలకు విరాళాలు 161శాతం మేర పెరిగాయని పేర్కొంది. 2025ఆర్థిక సంవత్సరంలో 11,343 విరాళాల ద్వారా రూ. 20,000కంటే ఎక్కువ విలువైన మొత్తం విరాళాలు రూ. 6,648.563 కోట్లు. ఈ మొత్తంలో బిజెపి పార్టీ ఒక్కటే 5,522 విరాళాల ద్వారా రూ. 6,074.015కోట్లు పొందింది. తరువాతి స్థానంలో కాంగ్రెస్ పార్టీకి 2,501 విరాళాల ద్వారా రూ. 517.394కోట్లతో తరువాతి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్, ఆప్, సిపిఐ(ఎం), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి)ల మొత్తం పొందిన విరాళాల కన్నా బిజెపి ప్రకటించిన విరాళాలు పది రెట్లు ఎక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది. గత 19 ఏళ్ల మాదిరిగానే తాము రూ. 20,000కు పైగా విరాళం పొందలేదని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) పేర్కొంది. 2023-24తో పోలిస్తే, 2024-25లో విరాళాలు రూ. 4,104.285కోట్లు మేర పెరిగినట్లు నివేదిక తెలిపింది. గత ఆర్థికసంవత్సరంలో పోలిస్తే బిజెపి వసూళ్లు 171శాతం పెరిగి రూ. 2,243.947కోట్లకు చేరాయి. కాంగ్రెస్ విరాళాలు 84శాతం పెరిగి, 2023-24లో రూ. 281.48 కోట్ల నుండి 2024-25లో రూ. 517.394కోట్లకు చేరుకున్నాయి.

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోం



విజయనగరం టౌన్ :

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని కమిషనర్ బాలస్వామి అన్నారు. గురువారం నగరంలోని కెఎల్‌పురం, తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణపై స్థానికులను ఆరా తీశారు. వారి నుండి మిశ్రమ స్పందన రావడంతో సంబంధిత పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులను మందలించారు. నిర్లక్ష్యంగా ఉన్నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. శత శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. అనంతరం కాలువలలో పూడిక తీస్తున్నారా? లేదా అన్నది గమనించారు. అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. నీటి శుద్ధి ప్లాంటును పరిశీలించారు. భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి భవన నిర్మాణాలు, అదనపు కట్టడాలకు నగరపాలక సంస్థ అనుమతులు తప్పనిసరని కమిషనర్ బాలస్వామి స్పష్టం చేశారు. పూల్‌బాగ్, తదితర ప్రాంతాల్లో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, టిపిఒ అప్పలరాజు, టిపిఎస్ అనితతో కలిసి భవన నిర్మాణాలు, లేఅవుట్ క్రమబద్ధీకరణ అంశాలను గమనించారు. ప్లాన్ ప్రకారం మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, డివియేషన్ గుర్తిస్తే కట్టడాలను తొలగిస్తామని కమిషనర్ చెప్పారు.

# ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు



పల్లె వెలుగు

ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అధికారులను ఆదేశి ంచారు. మండలంలోని పొగిరి గ్రామంలో ఎమ్మెల్యే గురువారం పర్యటించారు. గ్రామంలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీశారు. కలుషిత ఆహారం తిని, వాంతులు, విరేచనాలకు అయినట్లు వైద్యాధికారులు చేసిన పరీక్షలో తేలిందని, గ్రామంలో డయేరియా లక్షణాలు లేవని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే గ్రామంలో మంచినీటి నమూనాలను పరీక్షలకు పంపామని చెప్పారు. ఆ బోర్ నీరు తాగకుండా ప్రస్తుతానికి ఆపివేశామని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచిజీచారు. ఈ సందర్భంగా అస్వస్థతకు గురైన వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సుమల వెంకట మన్మథరావు, గురవాణ నారాయణ రావు, పిన్నింటి మోహనరావు, దుప్పలపూడి శ్రీను, వంగా వెంకటరావు, కోటగిరి నారాయణరావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, మాడుగుల జయరాం, వల్లూరి గణేష్, సమతం శ్రీను, మహేష్, జగన్మోహన్, బవిరి శ్రీనుబాబు, మురళీ, కెల్ల రమణ పాల్గొన్నారు.

# రేపటి నుంచి రోడ్డు వెడల్పు పనులు

సాలూరు : పల్లె వెలుగు



పట్టణంలోని మెయిన్ రోడ్ వెడల్పు చేసే పనులకు అధికారులు చుట్టారు. ఇందులో భాగంగా గురువారం బోసు బొమ్మ జంక్షన్ నుంచి వెంకటేశ్వరా డీలక్స్ సెంటర్ వరకు రోడ్డు వెడల్పు చేయాలని భావిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా 30అడుగుల చొప్పున వెడల్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సర్వే అధికారులు మెయిన్ రోడ్‌కు ఇరువైపులా కమిషనర్ రత్నకుమార్ ఆధ్వర్యాన మార్కింగ్ ఇచ్చారు. శుక్రవారం మెయిన్ రోడ్ లో వున్న గృహ, దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. శనివారం నుంచి వెడల్పు చేసే పనులు ప్రత్యేక అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో చేపట్టనున్నారనే ప్రచారం జరుగుతోంది. వరుసగా కోర్టులకు నాలుగు రోజులు సెలవు కావడంతో బాధిత కుటుంబాలకు చెందిన వారు కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లాలో మున్సిపాలిటీలతో పాటు ప్రధాన మండల కేంద్రాల్లోనూ రోడ్ల విస్తరణ పనులు జరిగాయి. అతి పురాతన మున్సిపాలిటీ అయిన సాలూరు లో విస్తరణ జరగలేదు. దీంతో మెయిన్ రోడ్ మీదుగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా పండగ సమయాల్లో మెయిన్ రోడ్ రద్దీగా వుండడం తో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. విస్తరణకు స్థానిక మంత్రి సంధ్యారాణి కూడా గ్రీన్ సిగల్ ఇచ్చినట్లు సమాచారం.

## ఎస్‌టి కమిషన్‌తో సంఘాల భేటీ రసాభాస

**పార్వతీపురం :పల్లె వెలుగు**



రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, సభ్యుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం స్థానిక ఐటిడిఎ గిరిమిత్ర సమావేశమందిరంలో గిరిజన సంఘాలతో సమావేశం నిర్వహించారు. గిరిజన సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరించి సమస్యలపై వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్కువమంది సంఘాల నాయకులు, బాధిత గిరిజనులు హాజరు కావడం, వారిపై నియంత్రణ లేకపోవడం, మైక్ కూడా సరిగ్గా పని చేయకపోవడం సమావేశం ఫలప్రదం కాలేదు. సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరించిన తర్వాత నిర్వహించే సమీక్ష సమావేశంలో అధికారులతో చర్చిస్తామని కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి చెప్పారు. వినతులు స్వీకరించిన తర్వాత తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కొంతమంది గిరిజన నాయకులు కోరారు. హాజరైన నాయకుల్లో క్రమశిక్షణ లోపించడంతో ఎవరేం మాట్లాడారో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్కరూ వచ్చి వినతులు అందజేయాలని కోరగా ఆదివాసీ జెఎసి చైర్మన్ నిమ్మక జయరాజు, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అమర్‌నాథ్, గిరిజన ఐక్యవేదిక నాయకులు గేదెల రామకృష్ణ, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, తాడంగి సాయిబాబు వినతులు అందజేశారు. ఎస్‌టి కమిషన్ చైర్మన్ వస్తున్నారని తెలిసి జిల్లా నలుమూలల నుంచి అనేక సమస్యలతో సతమతమవుతున్న గిరిజనులు వినతులు అందజేయాలని ఆశతో ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే వారెవరికీ నేరుగా చైర్మన్ బొజ్జిరెడ్డితో మాట్లాడే అవకాశం దక్కలేదు. గిరిజన సంఘాల నాయకుల హడావుడే ఎక్కువగా కనిపించింది. తాంబూలిచ్చాం,తన్నుకు చావండి అన్న చందంగా ఐటిడిఎ అధికారులు కూడా సమావేశాన్ని నియంత్రించే చర్యలు తీసుకోలేదు. దీంతో గందరగోళ పరిస్థితుల్లోనే కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి వినతులు స్వీకరించి వెళ్ళిపోయారు. ఐటిడిఎ పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎపిఒ మురళీధర్ కనుసన్నల్లో సమావేశం నిర్వహించినా గందరగోళ పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేయలేదు. హాజరైన గిరిజన సంఘాల వారీగా పిలిచి మాట్లాడించే ప్రయత్నం అధికారులు చేసి వుంటే సజావుగా సాగి వుండేది. కమిషన్ దృష్టికి తీసుకు వెళ్ళేందుకు అనేక సమస్యలతో హాజరైన గిరిజన సంఘాల నాయకులెవరూ వాటిని వివరించే ప్రయత్నం చేయలేకపోయారు. కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కె.మల్లేశ్వరరావు, సుజాత పాల్గొన్నారు.సమస్యలన్నింటికీ పరిష్కారం: కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి తనకు వినతుల రూపంలో అందిన సమస్యలన్నింటికీ పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి చెప్పారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న తీరుపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గిరిజన సమస్యల్లో కొన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని, జిల్లా స్థాయి అధికారులు పరిష్కరించాల్సిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని చైర్మన్ ఆదేశించారు. సందర్భంగా ఐటిడిఎ పిఒ యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చినట్టు చెప్పారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల సహకా రంతో అనేక గ్రామాల్లో మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టామని చెప్పారు. వారి భాగస్వామ్యంతో జిల్లాలోని అనేక జలపాతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్ది నట్లు చెప్పారు. ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో పరిశు భ్రత పై అవగాహన కల్పించామని, తద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలో మార్పు వచ్చిందని చెప్పారు. దీనిపై గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్ కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లా వెలిగిపోతున్నట్లు జిల్లా అధికారులు చెపుతున్నారని, అలాగైతే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మరణాలు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. పాఠశాలల్లో రక్షిత మంచినీటి సరఫరా లేదని, సరిపడా మరుగుదొడ్లు లేవని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎంల నియామకం చేపడతామని చెప్పి రెండేళ్లుగా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని చెప్పారు. సాలూరు మండలం కరాసువలస కెజిబివి ఎస్ఒ ప్రశాంతి పిటిజి గిరిజన తెగ మహిళని, సరైన కారణం లేకుండా అధికారులు ఆమెను సస్పెండ్ చేశారని తెలిపారు. 8నెలలైనా ఇంతవరకు ఆమె సస్పెన్షన్ ఎత్తివేయడం లేదని, అదే ఇతర కులాల ఉద్యోగులయితే నెలకో, రెండు నెలలకో సస్పెన్షన్ ఎత్తివేసే వారని చెప్పారు. గిరిజన సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన నిధులను ఇతర అవసరాలకు ఖర్చు చేస్తున్నారని, కనీసం మరణించిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు లక్ష రూపాయల పరిహారం కూడా ఐటిడిఎ చెల్లించలేకపోతోందని వివరించారు. ఆదివాసీ జెఎసి వైస్ చైర్మన్ కె.ఉదరు కుమార్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్ గ్రామాల విషయం లో స్పష్టత లేదని చెప్పారు. షెడ్యూల్ గ్రామాల జాబితా ని గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్ లో పొందుపర్చాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించినా ఇంతవరకు పెట్టలేదని చెప్పారు. షెడ్యూల్ గ్రామాలపై అవగాహన లేకపోవడంతో గిరిజనులు హక్కులు కోల్పోయే ప్రమాదం పొంచి వుందని చెప్పారు. పరిహారం కూడా ఐటిడిఎ చెల్లించలేకపోతోందని వివరించారు. ఆదివాసీ జెఎసి వైస్ చైర్మన్ కె.ఉదరు కుమార్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్ గ్రామాల విషయం లో స్పష్టత లేదని చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘాల నాయకులు లేవనెత్తిన కొన్ని సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాల్సినవని చెప్పారు. కరాసువలస కెజిబివి ఎస్ఒ ప్రశాంతి సస్పెన్షన్ ఎత్తివేతపై పదిరోజుల్లో నిర్ణయం తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతకుముందు ఐటిడిఎ కార్యాలయానికి విచ్చేసిన చైర్మన్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ఇన్‌ఛార్జి పిఒ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటిడిఎ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 'ఆదివాసీ తల్లి' విగ్రహానికి చైర్మన్ పూలమాల వేసి ఘనంగా వందనాలర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎస్‌పి మాధవరెడ్డి, కౌన్సిల్ మెంబర్ కృష్ణబాబు, పలువురు గిరిజన సంఘాల నాయకులు, ఐటిడిఎ ఎపిఒ పి.మురళీధర్, డిడి ఎ.విజయశాంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 5వ రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సులు ప్రభుత్వ దాష్టీకం

**పల్లె వెలుగు**

రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్నుల ఆదాయం నుండి స్థానిక సంస్థలకు 2025-30 కాలానికి నిధులు బదలాయింపుపై నియమించిన రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం 360 పేజీల నివేదికను 2024 డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. గ్రామీణ స్థానిక సంస్థలకు 60, పట్టణ సంస్థలకు 53 మొత్తం 113 సిఫార్సులు చేసింది. ఆర్థికసంఘం చేసిన సిఫార్సులపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) నివేదికను మార్చి 5న రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. ఆర్థిక సంఘం ప్రస్తుతం స్థానిక సంస్థల ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకొని ఐదేళ్ల (2025-30) కాలంలో పట్టణ స్థానిక సంస్థలకు రూ. 2016 కోట్లు (ఏడాదికి రూ.404 కోట్లు), పంచాయతీ రాజ్ సంస్థలకు రూ.7033 కోట్లు (ఏడాదికి రూ.1407 కోట్లు) మొత్తం రూ.9049 కోట్లు (ఏడాదికి రూ.1811 కోట్లు) లోటు వస్తుందని అంచనా వేసింది. ఈ మొత్తాన్ని ఏడాదికి రూ.1811 కోట్లు చొప్పున రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం నుండి రాష్ట్ర బడ్జెట్ ద్వారా స్థానిక సంస్థలకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించకుండా తిరస్కరించింది. ఆర్థిక సంఘం ఏడాదికి సిఫార్సు చేసిన నిధులు రాష్ట్ర సొంత ఆదాయంలో చూస్తే కేవలం 1.64 శాతం కూడా లేదు. 2025-26లో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం రూ.లక్షా 10 వేల కోట్లకు చేరుకుంటుంది. ఈ ఆదాయంలో స్థానిక సంస్థలకు కనీసం 20 శాతం (రూ.22 వేల కోట్లు) బదిలీ చేయాలి. కాని ఈ బదిలీలను రాష్ట్ర పాలకులు గత రెండు దశాబ్దాల నుండి చేయడం లేదు. కేరళ వామపక్ష ప్రభుత్వం 2023-24లో రూ.14,149 కోట్లు, 2024-25లో రూ.15,205 కోట్లు, 2025-26లో రూ.15,980 కోట్లు రాష్ట్ర సొంత ఆదాయం నుండి స్థానిక సంస్థలకు బదిలీ చేసింది. ఆర్థిక సంఘం ఇపుడు మన రాష్ట్రంలో ఏడాదికి కేవలం రూ.1811 కోట్లు మాత్రమే సిఫార్సు చేసింది. ఈ చిన్నపాటి మొత్తాన్ని కూడా టిడిపి కూటమి ప్రభుత్వం ఆమోదించకపోవడం స్థానిక సంస్థలను బలహీనపరచడమే అవుతుంది. గతంలో నాల్గవ ఆర్థిక సంఘం సవరించిన తలసరి గ్రాంట్లలో ఎలాంటి మార్పు చేయకుండా వాటినే అమలు చేయాలని ఐదవ ఆర్థిక సంఘం నిధులను సిఫార్సు చేసింది. పట్టణ సంస్థలకు రూ.50, పంచాయతీలకు రూ.25, మండల ప్రజా పరిషత్‌లకు రూ.50, జిల్లా ప్రజా పరిషత్తులకు రూ.25ల చొప్పున తలసరి గ్రాంట్ లెక్కగట్టి బదిలీ చేయాలని తెలిపింది. దీనిని ఆమోదించిన కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో మున్సిపాలిటీలకు, పంచాయతీరాజ్ సంస్థలకు ఒక్క రూపాయి కూడా తలసరి గ్రాంట్ ఇవ్వలేదు. గత వైసిపి ప్రభుత్వం కూడా నాల్గవ ఆర్థిక సంఘం సవరించిన తలసరి గ్రాంట్లు ప్రకారం నిధులు బదిలీ చేయటానికి నిరాకరించింది. ఉదాహరణకు ఏడాదికి పంచాయతీరాజ్ సంస్థలకు రూ.350 కోట్ల చొప్పున 2019-24 కాలానికి రూ.1750 కోట్లు తలసరి గ్రాంట్ల కింద ఇవ్వాలి. కానీ ఐదేళ్ల కాలానికి కేవలం రూ.584 కోట్లు మాత్రమే వైసిపి ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థలకు చెల్లించిందని కమిషన్ ఎత్తిచూపింది. కనుక ఇప్పుడు ఐదవ ఆర్థిక సంఘం సూచించిన ప్రకారం తలసరి గ్రాంట్ల కింద నిధులు బదిలీ చేస్తారనేది అనుమానస్పదమే. గ్రామ పంచాయతీలలో వీధిలైట్లు, మంచినీటి సరఫరా మోటార్ల విద్యుత్ చార్జీల బకాయిలు భారీగా పెరిగిపోతున్నాయని, నెలకు సగటున రూ.85 కోట్లు, ఏడాదికి రూ.1020 కోట్లు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తున్నదని ఆర్థిక సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. విద్యుత్ చార్జీలు నివాస గృహ చార్జీల కంటే తగ్గించాలని కోరింది. అలాగే 2024 జూన్ నాటికి పంచాయతీలు రూ.5851 కోట్లు విద్యుత్ బకాయిలు పడ్డాయని, అవి తీర్చలేక పోతున్నాయని, ఈ బకాయిల్లో కనీసం రూ.3697 కోట్లు రద్దు చేయాలని ప్రతిపాదించింది. వెయ్యి లోపు జనాభా ఉన్న 1895 పంచాయతీల విద్యుత్ బిల్లులను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సిఫార్సు చేసింది. ఏ ఒక్క దానిని ప్రభుత్వం ఆమోదించలేదు. స్థానిక సంస్థల పరిధిలో సొంత పన్నుల ఆదాయ వనరులుగా ఉన్న వృత్తి, ప్రకటనలు, వినోదపు పన్నులను జి.ఎస్.టి వచ్చిన తర్వాత (2017 నుండి) రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రాష్ట్ర ఖజానాకు తరలించుకు పోవటంపై ఆర్థిక సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పన్నులు స్థానిక సంస్థల హక్కు, రాష్ట్ర ప్రభుత్వం వీటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకునే అధికారం లేదని తేల్చి చెప్పింది. ఉదాహరణకు ఈ చర్య వల్ల విశాఖ నగరపాలక సంస్థ వృత్తి పన్ను ద్వారా రూ.60 కోట్లు, ప్రకటనల ద్వారా రూ.40 కోట్లు, వినోదపు పన్నుల కింద రూ.60 కోట్లు ప్రతి ఏడాది నష్టపోతున్నది. రాష్ట్రంలో అన్ని మున్సిపల్ సంస్థలు ఇదే తరహాలో ఆదాయాన్ని కోల్పోతున్నాయి. అందువల్ల ఈ పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని కేరళ రాష్ట్ర ప్రభుత్వంలాగా ఎ.పి ప్రభుత్వం కూడా స్థానిక సంస్థలకు పూర్తిగా చెల్లించాలని సిఫార్సు చేసింది. దీనిని కూడా ఆమోదించటానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాలేదు. మోటార్ వాహన పన్నులో వాటా, సీనరేజ్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించటం లేదు. వీటిని చెల్లించాలని తెలపగా ప్రభుత్వం ఆమోదించినా చెల్లిస్తుందనే గ్యారంటీ లేదు. ఎందుకంటే ఇవి స్థానిక సంస్థల పరిధి లోనివైనా గత 15 ఏళ్ల నుండి వీటిని చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వమే వాడుకుంటున్నది. స్థానిక సంస్థల సొంత ఆదాయాల్లో ఆస్తి పన్నుతో పాటు అత్యంత ముఖ్యమైన ఆదాయ వనరు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ పై విధించే 0.5 శాతం సర్ చార్జీ. దీనిని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా స్థానిక సంస్థలకు జమ చేయాలని కమిషన్ కోరింది. కానీ గత రెండేళ్ల నుండి చంద్రబాబు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఈ ఆదాయాన్ని స్థానిక సంస్థలకు జమ చేయ కుండా వినియోగించుకుంటూ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ద్వారా 2024-25లో రూ.8837 కోట్లు 2025-26లో రూ.11 వేల కోట్లు (అంచనా) రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. దీని ప్రకారం సర్ చార్జీ కింద ఏడాదికి సుమారు రూ.700 కోట్లు నుండి రూ.800 కోట్లు వస్తుంది. దీనిలో 20 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు చెల్లించలేదు. అత్యధిక భాగం రాష్ట్ర ప్రభుత్వమే వాడుకుంటున్నది. అధికారాలు, నిధులు బదలాయింపులో దక్షిణాది రాష్ట్రాలన్నిటికన్నా ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా వెనకబడి ఉందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ తప్పు పట్టినట్లు కమిషన్ పేర్కొన్నది. రాజ్యాంగంలో షెడ్యూలు 11 ప్రకారం గ్రామ పంచాయతీలకు పేర్కొన్న 29 అధికారాల్లో 10, పట్టణ సంస్థలకు పేర్కొన్న 18లో 16 అధికారాలు మాత్రమే ఈ 30 ఏళ్ల కాలంలో బదిలీ చేశారని కమిషన్ చెప్పింది. 2024 మార్చి నాటికి రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థలు రూ.99,658 కోట్లు అప్పుల్లో ఉన్నాయని, ఈ అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని కమిషన్ గుర్తించింది. వీటికి సరైన పరిష్కారం చూపడంలో ఆర్థిక సంఘం విఫలమైంది. వీటిని వాణిజ్య పద్ధతిలో వసూలు చేయాలని ఈ అప్పులకు ఆస్తి పన్ను ద్వారా స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయానికి లింకు పెట్టి ఎస్క్రో అకౌంట్ల ద్వారా చెల్లించాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ఇది నష్టకరమైనది. గ్రామ స్థానిక సంస్థలు పొందుతున్న మొత్తం ఆదాయం (సొంత ఆదాయం, కేంద్ర, రాష్ట్ర గ్రాంట్స్ కలిపి)లో గ్రామ పంచాయతీల సొంత ఆదాయం కేవలం 29 శాతం, మున్సిపల్ కార్పొరేషన్లు 63 శాతం, మున్సిపాలిటీలు 51 శాతం, నగర పంచాయతీలు 38 శాతం మాత్రమే ఆదాయం కలిగి ఉన్నాయని కమిషన్ తెలిపింది. కానీ దీనికిగల వాస్తవ కారణాలను నిశితంగా ఎత్తిచూపడంలో కమిషన్ విఫలం చెందింది. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు స్థానిక సంస్థల పన్నుల ఆదాయాలను రాష్ట్ర ఖజానాకు అక్రమంగా గుంజుకెళుతూ, రెండో వైపు న్యాయబద్ధంగా రాష్ట్ర పన్నుల ఆదాయం నుండి స్థానిక సంస్థలకు వాటా ఇవ్వడంలేదు. ఈ కఠోర వాస్తవాన్ని నొక్కి చెప్పకుండా స్థానిక సంస్థలపై నెపం మోపడం అన్యాయం. ఐదవ ఆర్థిక సంఘం ప్రజలపై తీవ్ర భారాలు మోపే అనేక ప్రమాదకర సిఫార్సులు కూడా చేసింది. వీటన్నింటిని ప్రభుత్వం ఆమోదించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఆస్తివిలువ ఆధారిత ఆస్తి పన్ను వల్ల, ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంపు వల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనిని గమనించి ఆస్తి పన్ను తగ్గింపునకు సిఫార్సు చేయకపోగా, పట్టణ సంస్థల్లో నివాస భవనాలకు ఆస్తి విలువలో 0.15 శాతం నుండి 0.20 శాతానికి, వాణిజ్య భవనాలకు 0.30 నుండి 0.50 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. దీనిని ప్రభుత్వం ఆమోదించక పోయినా తీవ్ర భారంగా ఉన్న ఆస్తి పన్నును తగ్గిస్తామని, ప్రతి ఏడాది 15 శాతం పెంపును రద్దు చేస్తామని ప్రభుత్వం తెలపక పోవడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రతి ఏడాది 15 శాతం పెంపును రద్దు చేస్తామని ప్రభుత్వం తెలపక పోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఆస్తి పన్నులో ప్రస్తుతం ఉన్న నివాస, వాణిజ్య కేటగిరీల్లో నివాస కేటగిరీని తిరిగి రెండుగా విభజించాలని కమిషన్ పేర్కొన్నది. నివాస గృహాల్లో ఒక గదిలో ఏదైనా చిన్న ఆఫీస్ ఉన్నా అటువంటి వాటిని మిక్స్‌డ్ కేటగిరిగా పరిగణించి వాటికి ఆస్తి పన్ను పెంచాలని కోరింది. పంచాయతీల్లో కూడా దీనిని అమలు చేయాలని తెలపగా ప్రభుత్వం ఆమోదించింది. స్థానిక సంస్థల్లో ఖాళీ స్థలాలపై పన్ను వసూళ్లు సక్రంగా లేవని కమిషన్ విమర్శించింది. పన్ను పరిధిలో లేని ఖాళీ స్థలాలపై ప్రస్తుతం ఉన్న మూడేళ్ల పన్ను వసూళ్లను ఐదేళ్లకు పెంచాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా తొమ్మిదేళ్ళకు పన్ను వసూలు చేస్తామని తెలిపింది.



వృత్తి పన్నుపై రూ.2500 సీలింగును ఎత్తివేసి వృత్తి పన్నును పెంచాలని, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు కూడా వర్తింపజేయాలని ప్రతిపాదించింది. మంచినీటి కుళాయిలకు నీటి మీటర్లు బిగించాలని, నీటి కనెక్షన్లకు అవసరమైన నీటి సరఫరా పైపులైన్లకు అయ్యే ఖర్చు మొత్తాన్ని డిపాజిట్ల రూపంలో రాబట్టాలని, మంచి నీటి సరఫరాకయ్యే వ్యయంలో ప్రస్తుతం నీటి చార్జీల ద్వారా కేవలం 14 శాతం మాత్రమే ఆదాయం వస్తున్నదని, అందువల్ల ప్రతి రెండేళ్లకోసారి నీటి చార్జీలు పెంచాలని కమిషన్ సిఫార్సు చేయటం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ట్రేడ్ లైసెన్స్ ఫీజులు రెండేళ్లకోసారి, భవనాల నిర్మాణ ఫీజులు భవన విలువ ఆధారితంగా మూడేళ్లకోసారి పెంచాలని కోరింది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యపు విధానం (పి.పి.పి)పై ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని, పి.పి.పి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని, ప్రైవేటు సంస్థల నుండి పి.పి.పి పద్ధతిలో సోలార్ ఎనర్జీని పొందాలని కూడా కమిషన్ సిఫార్సు చేసింది. ఈ అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని కమిషన్ గుర్తించింది. వీటికి సరైన పరిష్కారం చూపడంలో ఆర్థిక సంఘం విఫలమైంది. వీటిని వాణిజ్య పద్ధతిలో వసూలు చేయాలని ఈ అప్పులకు ఆస్తి పన్ను ద్వారా స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయానికి లింకు పెట్టి ఎస్క్రో అకౌంట్ల ద్వారా చెల్లించాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ఇది నష్టకరమైనది. గ్రామ స్థానిక సంస్థలు పొందుతున్న మొత్తం ఆదాయం (సొంత ఆదాయం, కేంద్ర, రాష్ట్ర గ్రాంట్స్ కలిపి)లో గ్రామ పంచాయతీల సొంత ఆదాయం కేవలం 29 శాతం, మున్సిపల్ కార్పొరేషన్లు 63 శాతం, మున్సిపాలిటీలు 51 శాతం, నగర పంచాయతీలు 38 శాతం మాత్రమే ఆదాయం కలిగి ఉన్నాయని కమిషన్ తెలిపింది. కానీ దీనికిగల వాస్తవ కారణాలను నిశితంగా ఎత్తిచూపడంలో కమిషన్ విఫలం చెందింది. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు స్థానిక సంస్థల పన్నుల ఆదాయాలను రాష్ట్ర ఖజానాకు అక్రమంగా గుంజుకెళుతూ, రెండో వైపు న్యాయబద్ధంగా రాష్ట్ర పన్నుల ఆదాయం నుండి స్థానిక సంస్థలకు వాటా ఇవ్వడంలేదు. ఈ కఠోర వాస్తవాన్ని నొక్కి చెప్పకుండా స్థానిక సంస్థలపై నెపం మోపడం అన్యాయం. ఐదవ ఆర్థిక సంఘం ప్రజలపై తీవ్ర భారాలు మోపే అనేక ప్రమాదకర సిఫార్సులు కూడా చేసింది. వీటన్నింటిని ప్రభుత్వం ఆమోదించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఆస్తివిలువ ఆధారిత ఆస్తి పన్ను వల్ల, ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంపు వల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనిని గమనించి ఆస్తి పన్ను తగ్గింపునకు సిఫార్సు చేయకపోగా, పట్టణ సంస్థల్లో నివాస భవనాలకు ఆస్తి విలువలో 0.15 శాతం నుండి 0.20 శాతానికి, వాణిజ్య భవనాలకు 0.30 నుండి 0.50 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. దీనిని ప్రభుత్వం ఆమోదించక పోయినా తీవ్ర భారంగా ఉన్న ఆస్తి పన్నును తగ్గిస్తామని, ప్రతి ఏడాది 15 శాతం పెంపును రద్దు చేస్తామని ప్రభుత్వం తెలపక పోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఆస్తి పన్నులో ప్రస్తుతం ఉన్న నివాస, వాణిజ్య కేటగిరీల్లో నివాస కేటగిరీని తిరిగి రెండుగా విభజించాలని కమిషన్ పేర్కొన్నది. నివాస గృహాల్లో ఒక గదిలో ఏదైనా చిన్న ఆఫీస్ ఉన్నా అటువంటి వాటిని మిక్స్‌డ్ కేటగిరిగా పరిగణించి వాటికి ఆస్తి పన్ను పెంచాలని కోరింది. పంచాయతీల్లో కూడా దీనిని అమలు చేయాలని తెలపగా ప్రభుత్వం ఆమోదించింది. స్థానిక సంస్థల్లో ఖాళీ స్థలాలపై పన్ను వసూళ్లు సక్రంగా లేవని కమిషన్ విమర్శించింది. పన్ను పరిధిలో లేని ఖాళీ స్థలాలపై ప్రస్తుతం ఉన్న మూడేళ్ల పన్ను వసూళ్లను ఐదేళ్లకు పెంచాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా తొమ్మిదేళ్ళకు పన్ను వసూలు చేస్తామని తెలిపింది. వృత్తి పన్నుపై రూ.2500 సీలింగును ఎత్తివేసి వృత్తి పన్నును పెంచాలని, అసంఘటిత రంగంలో పని రాబోయే నాలుగేళ్ల కాలంలో స్థానిక సంస్థలకు రాష్ట్ర బడ్జెట్ నుండి కొద్దిపాటి నిధుల బదిలీ ఎండమావిగానే మిగులుతుంది. రెండోవైపు స్థానిక సంస్థల ఆధీనంలోని పన్నుల ఆదాయాలను యథేచ్ఛగా రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొట్టడం కొనసాగిస్తుంది. మరోవైపు స్థానిక సంస్థల మౌలిక సదుపాయాల ప్రైవేటీకరణ, పౌర సేవలు వ్యాపారీకరణ, ప్రజలపై పన్నుల భారాలను తీవ్రతరమౌతాయి.

# నేరగాళ్లకు 'జిల్లా' బహిష్కరణ.. తోకముడిస్తే ఖబడ్దార్














**కర్నూలు జిల్లా నుంచి ముగ్గురు రౌడీషీటర్ల బహిష్కరణ**

**కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సంచలన నిర్ణయం**

**ఇప్పటివరకు 8 మందిపై వేటు.. అరాచకం చేస్తే 'పీడీ యాక్ట్' తప్పదు!**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అరాచక శక్తులపై జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. పదే పదే నేరాలకు పాల్పడుతూ, జైలుకు వెళ్లినా ప్రవర్తనలో మార్పు రాని ముగ్గురు కరడుగట్టిన వ్యక్తులను జిల్లా నుంచి బహిష్కరిస్తూ (ఎక్స్‌టర్న్‌మెంట్) జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఐఏఎస్ గురువారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పంపిన పక్కా నివేదికల ఆధారంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. బహిష్కరణకు గురైన వారు వీరే..కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పి. రుద్రవరం గ్రామానికి చెందిన కింది వ్యక్తులపై జిల్లా బహిష్కరణ వేటు పడింది: మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు (రౌడీషీటర్ నం. 140) కుర్వ మధు అలియాస్ పుండుకూర మధు (రౌడీషీటర్ నం. 141) మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్ మధు ఈ ముగ్గురు గతంలో హత్యలు, తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్నారని, వీరి వల్ల ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు పొంచి ఉందన్న నిర్ధారణతో వీరిని జిల్లా పొలిమేరల అవతలకు పంపినట్లు అధికారులు స్పష్టం చేశారు. మొత్తం 8 మందిపై కొరడా.. జాబితా ఇంకా ఉంది! జిల్లాలో ఇప్పటివరకు ఎనిమిది మంది దుర్మార్గులపై బహిష్కరణ ఉత్తర్వులు అమలు చేశారు. గతంలో వడ్డే రామాంజనేయులు, పటాన్ ఇమ్రాన్ ఖాన్, వడ్డే తులసి కుమార్, వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివ కుమార్ వంటి వారిపై చర్యలు తీసుకోగా, తాజాగా మరో ముగ్గురు ఈ జాబితాలో చేరారు. ఎస్పీ హెచ్చరిక: 'బుద్ధిగా ఉండండి.. లేదంటే పీడీ యాక్టే!' ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అత్యంత ఘాటుగా స్పందించారు. "జిల్లాలో ఎవరైనా అరాచక శక్తులుగా మారి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే సహించే ప్రసక్తి లేదు. రిమాండ్‌కు వెళ్లినా మారని వారిపై జిల్లా బహిష్కరణే కాదు, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలు ఊచలు లెక్కపెట్టిస్తాం. ప్రశాంతంగా, బుద్ధిగా జీవించడం నేర్చుకోండి" అని హెచ్చరించారు. ఇంకా చాలా మంది 'బ్యాడ్ క్యారెక్టర్స్' ఉన్న వారి పేర్లు పరిశీలనలో ఉన్నాయని, త్వరలోనే వారిపై కూడా చర్యలు ఉంటాయని ఎస్పీ సంకేతాలిచ్చారు.

# ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని నిరసన



రావికమతం (అనకాపల్లి జిల్లా) :

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ జెడ్.జోగంపేట కేంద్రంగా గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలంటూ అజయపురం గ్రామంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గురువారం వినూత్న నిరసన తెలిపారు. చేతులు జోడించి ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాంగి చంద్రయ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రధాన కూడలిగా ఉన్న జెడ్.జోగంపేట గ్రామంలో నియోజకవర్గ స్థాయి ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చోడవరం నియోజకవర్గంలో ఒక్క ఆశ్రమ పాఠశాల కూడా లేని విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం జెడ్.జోగంపేట ఎంపిపి పాఠశాలలో 120 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఇక్కడ ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేస్తే అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఆశ్రమ పాఠశాల లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి బిసి సంక్షేమ హాస్టళ్లలో చేరిన వారు ఎంతో మంది ఉన్నారని, అత్యధిక గిరిజనులు ఉన్న జెడ్.జోగంపేట పాఠశాలను ఆశ్రమ పాఠశాలగా మార్చి, అన్ని సదుపాయాలూ కల్పించాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాంగి చంపావతి, వంతల ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అగసనూరు లో ప్రధాన రోడ్డు కు మోక్షం







పల్లె వెలుగు

ప్రజా అభివృద్ధే లక్ష్యంగా మంత్రాలయం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కోసిగి మండలంలో మొత్తం రూ. 5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు ఎన్.రాజారెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాతనూరు గ్రామంలో 500 మీటర్లు, అగసనూరు గ్రామంలో 600 మీటర్ల సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు సుమారు రూ.2 కోట్ల వ్యయంతో భూమి పూజ నిర్వహించారు. గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపర్చే దిశగా కందుకూరు క్రాస్ నుండి తుంబిగనూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల వ్యయంతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాన్య నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్లు, డ్రైనేజీ మరియు మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు స్థానిక నాయకులు, లక్ష్మన్న, అంజిన రెడ్డి, మహాదేవ, రామక్రిష్ణ, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా జనగణన

విజయనగరంకోట : పల్లె వెలుగు




లజనగణనను పకడ్బందీగా చేపట్టాలని, అందుకోసం ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా అవగాహన కలిగించుకోవాలని, సందేహాలు నివృత్తి చేసుకోవాలని రాష్ట్ర జనాభా గణన ఆపరేషన్స్ డైరెక్టర్ జె.నివాస్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న జనాభా గణన క్షేత్ర స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర నిధుల కేటాయింపునకు జనాభా లెక్కలు, వివరాల నమోదు చాలా కీలకమని తెలిపారు. ఈ వివరాలు ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తాయని, రాష్ట్రాలకు నిధులు కేటాయింపు జరుగుతుందని చెప్పారు. జనగణన రెండు దశలలో జరుగుతుందని, మొదటి దశలో బ్లాకుల వారీగా గృహాల లెక్కింపు చేపడుతున్నట్లు తెలిపారు. రెండో దశలో జనాభా గణన వచ్చే ఏడాదిలో జరుగుతుందని అన్నారు. ప్రశ్నావళిలో రూపొందించిన 33 ప్రశ్నలకు సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటినీ, ప్రతి వ్యక్తినీ నమోదు చేయాలని ఆదేశించారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఆర్‌టిఐ పరిధిలోకి రాదని చెప్పారు. సమాచారాన్ని బహిరంగ పరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో స్నేహ పూర్వకంగా మసులుకోవాలని, సమాచార సేకరణలో ఓర్పుతో వ్యవహరించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన ఏర్పాట్ల వివరాలను తెలియజేశారు. కేంద్ర భారతీయ జనగణన సంస్థ జాయింట్ డైరెక్టర్ సాయి శేఖర్.. జనగణన గూర్చి వివరిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ సి.హెచ్ సత్తిబాబు, సిపిఒ బాలాజీ, డిగ్రీ కాలేజీ లెక్చరర్, టిఒటి వి.రాఘవ స్వామి శిక్షణ అందించారు. మున్సిపల్, మండల స్థాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధిపై సమీక్ష



విజయనగరం కోట :

విజయనగరం నియోజకవర్గ పరిధిలో రహదారుల అభివృద్ధిపై ఎమ్మెల్యే అదితి.. ఆర్అండ్‌బి అధికారులతో గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో సమీక్షించారు. నియోజకవర్గంలో పలు రహదారుల అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం రూ.18.39 కోట్లు కేటాయించిన నేపథ్యంలో ఎమ్మెల్యే అధికారులతో సమావేశమయ్యారు. ఎక్కడ పనులు చేపట్టాలో చర్చించారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన సిఎం చంద్రబాబు, మంత్రి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయివేటు బ్యాంక్‌ల్లో అంతర్గత కల్లోలాలు




నాయకత్వ స్థాయిల్లో కలహాలు..పాలన లోపాలపై ఇన్వెసర్ల ఆందోళన(హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌తో తీవ్ర చర్చ. భారత ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో అంతర్గత కల్లోలాలు పెరుగుతోన్నాయి. గతంలో మొండి బాకీలతో ఇబ్బందులు పడగా.. ఇప్పుడు పాలనపరమైన లోపాలు, నాయకత్వ పద్దతులతపై కలహాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పార్ట్‌టైం ఛైర్మన్ అతన్ చక్రవర్తి ఆకస్మిక రాజీనామా బ్యాంకింగ్ పరిశ్రమలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇంతకంటే ముందు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో జరిగిన రూ.590 కోట్ల ప్రభుత్వ నిధుల మళ్లింపు ఉదంతం, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో మున్సిపల్ కార్పొరేషన్ నిధుల గందరగోళం, ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో అకౌంటింగ్ లోపాలు ప్రయివేటు బ్యాంకింగ్ వ్యవస్థలోని నిర్వహణ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. గతంలో ఎస్ బ్యాంక్ ఎదుర్కొన్న పాలనా పరమైన సంక్షోభాన్ని ఇవి మళ్లీ గుర్తు చేస్తున్నాయి. ఇటీవల ప్రయివేటు బ్యాంక్‌ల్లో నెలకొన్న గందరగోళంతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ గత మూడు నెలల్లో సుమారు 9.88 శాతం పడిపోయింది. ప్రయివేటు రంగ విత్త దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి సూచీ ఏకంగా 21 శాతం క్షీణించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో సంక్షోభం.. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పార్ట్ టైమ్ ఛైర్మన్ అతన్ చక్రవర్తి ఆకస్మిక రాజీనామా ఆ బ్యాంక్ గవర్నెన్స్‌పై ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. బ్యాంకులోని కొన్ని పద్ధతులు తన నైతిక విలువలకు అనుగుణంగా లేవని ఆయన పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనికి తోడు క్రెడిట్ సూయిస్ బాండ్ల అమ్మకంలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో కొంతమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను బ్యాంకు తొలగించింది. ఈ పరిణామాల వల్ల కేవలం వారం రోజుల్లోనే బ్యాంకు మార్కెట్ విలువ రూ.87,000 కోట్లు ఆవిరయ్యింది. ఈ విషయంలో ఆర్‌బిఐ క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ ఇన్వెస్టర్లు మాత్రం బ్యాంకు అంతర్గత క్రమశిక్షణపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పల్లె వెలుగు

శుక్రవారం 27/03/2026

# కూటమి ప్రభుత్వం స్కూల్ పిల్లలకి సరైన భోజనం అందించాలి







**ప్రజలకు రేషన్ డీలర్లు సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలి... జిల్లా అధికార ప్రతినిధి దేశాయ్ గురురాజ్**

**నందవరం పల్లె వెలుగు మార్చి 26**

పత్తికొండ లొని గొపాల్ ఫంక్షన్ హాల్లో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం జిల్లా కార్యశాలకు హాజరైన దేశాయ్ నెట్వర్క్ ఆధినేత, జనతా వారధి జిల్లా కోకన్వీనర్ మరియు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ బిజెపి జిల్లా ఇంచార్జి అంకాల్ రెడ్డి బిజెపి కర్నూలు జిల్లా అద్యక్షులు శ్రీ రామకృష్ణ మరియు బిజెపి రాష్ట్ర బిల్డింగ్ కార్యవర్గ సభ్యులు శ్రీ విట్టా రమేష్ గారీతో మాట్లాడుచూ ఎమ్మిగనూరు నియొజకవర్గంలో కూటమి దర్మం ప్రకారంగా రావలసిన పదవులు అలాగే వివిద స్కూలు లలో నిర్వహిస్తున్న మద్యాన్న భోజన నిర్వాహకుల మరియు రేషన్ షాపుల డీలర్ల నియామకాల గురించి చర్చించుకున్నారు ఎమ్మిగనూరు నియొజకవర్గం లో బిజెపి కార్యకర్తలకు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు కాబట్టి వీటిని త్వరతగతిన పరిష్కరించాలని కొరారు. అలాగే



నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషిచేస్తానని తెలియచేశారు.

# ఎన్నికల ప్రయోజనం కోసమే ఆ ప్రకటనలు



**రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు సిపిఎం ఖండన**

న్యూఢిల్లీ : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై, సిపిఎం లౌకికవాద విశ్వసనీయతపై కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల రెచ్చగొట్టే ప్రకటనలను సిపిఎం తీవ్రంగా ఖండించింది. వారు, ఇటువంటి కట్టుకథలను వార్తలను ప్రచారం చేయడం ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో చవకబారు ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారని పేర్కొంది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. బిజెపికి బదులుగా సిపిఎంను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతలు, మతోన్మాద, నిరంకుశవాద శక్తులపై పోరాటం సాగిస్తామంటూ ఇచ్చిన హామీలను ఉల్లంఘిస్తున్నారని పొలిట్‌బ్యూరో పేర్కొంది. కేరళ ప్రజలు ఈ కుట్రపూరిత ఎజెండాను గ్రహిస్తారని పేర్కొంది. ఒక రాష్ట్రం తర్వాత మరొక రాష్ట్రంలో వరుసగా తమ నేతలు ఎందుకు పార్టీని వీడి బిజెపిలో చేరుతున్నారో కాంగ్రెస్ నేతలు తప్పనిసరిగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సి వుందని హితవు చెప్పింది. ప్రస్తుత అస్సాం ముఖ్యమంత్రి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకమైన పదవులు నిర్వహించారన్నది అందరికీ తెలిసిన వాస్తవమే. త్రిపురలో, 2018లో లెఫ్ట్ ఫ్రంట్‌ను ఓడించేందుకు గానూ మొత్తంగా కాంగ్రెస్ నాయకత్వం బిజెపిలో చేరింది. కేంద్ర ప్రభుత్వంలోని పలువురు మంత్రులు, బిజెపికి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు గతంలో కాంగ్రెస్‌లో ప్రముఖ నేతలే బిజెపికి పోషక సంస్థగా కాంగ్రెస్ మారిపోయిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. పదేళ్ళ ప్రస్తుత ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ హయాంలో, కేరళలో మత ఘర్షణలు జరిగిన సంఘటన ఒక్కటీ లేదు. మరోవైపు రాష్ట్రంలోని మరద్‌లో జరిగిన అత్యంత అధ్వాన్నమైన మతోన్మాద ఘర్షణలు యుడిఎఫ్ ప్రభుత్వ హయాంలోనే చోటు చేసుకున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా, మైనారిటీ ఛాందసవాద శక్తులతో కాంగ్రెస్ జత కడుతోంది. ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలతో సహా కేరళలో వివిధ ఎన్నికల్లో కాంగ్రెస్–లీగ్–బిజెపి బంధం బట్టబయలయింది. మొత్తంగా కాంగ్రెస్ నాయకత్వం బిజెపిలో చేరింది. కేంద్ర ప్రభుత్వంలోని పలువురు మంత్రులు, బిజెపికి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు గతంలో కాంగ్రెస్‌లో ప్రముఖ నేతలే బిజెపికి పోషక సంస్థగా కాంగ్రెస్ మారిపోయిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. పదేళ్ళ ప్రస్తుత ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ హయాంలో, కేరళలో మత ఘర్షణలు జరిగిన సంఘటన ఒక్కటీ లేదు. మరోవైపు రాష్ట్రంలోని మరద్‌లో జరిగిన అత్యంత అధ్వాన్నమైన మతోన్మాద ఘర్షణలు యుడిఎఫ్ ప్రభుత్వ హయాంలోనే చోటు ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడాన్ని సిపిఎం ప్రతీసారీ వ్యతిరేకిస్తూనే వస్తోంది. మరోవైపు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాత్రం ఇడి, ఇతర కేంద్ర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలని పిలుపిస్తున్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌ను అరెస్టు చేయాలని కూడా గతంలో కాంగ్రెస్ ఇలాగే పిలుపిచ్చిన విషయాన్ని మరిచిపోరాదు. ఇవన్నీ, వారి అవకాశవాద వైఖరిని తేటతెల్లం చేస్తున్నాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఎల్‌డిఎఫ్ పాలనలో గత పదేళ్ళుగా అనూహ్యమైన రీతిలో అభివృద్ధిని, మత సామరస్యతను కళ్ళారా చూస్తున్న కేరళ ప్రజలు, కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్‌కు, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎకు గట్టి గుణపాఠం చెబుతారని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

# మహిళల భద్రత, బాల్య వివాహాలపై అవగాహన







**నందవరం పల్లె వెలుగు మార్చి 26**

ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలోని నందవరం పోలీస్ స్టేషన్ పరిధిలో హాలహర్వి గ్రామంలో మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ మరియు మహిళల విద్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో నందవరం ఎస్సై తిమ్మారెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మేడమ్ మాట్లాడుతూ, మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు, హెల్ప్‌లైన్ సేవలు అందుబాటులో ఉంచిందని తెలిపారు. బాల్య వివాహాల విషయమై ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యానికి, విద్యకు, భవిష్యత్తుకు హానికరమని పేర్కొన్నారు. గ్రామస్థులు ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నందవరం ఎస్సై తిమ్మారెడ్డి మాట్లాడుతూ, మహిళల విద్యాభివృద్ధి సమాజ పురోగతికి మూలస్థంభమని అన్నారు. చదువుకున్న మహిళ కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, చిన్న వయసులో వివాహాలకు ఒప్పుకోకూడదని సూచించారు. డిఎస్పీ భార్గవి మరియు నందవరం ఎస్సై తిమ్మారెడ్డి "మహిళల భద్రత మన అందరి బాధ్యత" మరియు "బాల్య వివాహాలకు నో చెప్పండి, బాలికల విద్యకు అవును చెప్పండి అనే నినాదాలతో అవగాహన కల్పించారు.

# గ్రామాలలోఅభివృద్ధి కార్యక్రమాలు

**మండల టిడిపి నాయకులు సమావేశం**





**నందవరం పల్లె వెలుగు మార్చి 26**

నందవరం మండలంలో నందవరం గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు గృహంలో నందవరం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు గురించి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయి మాధవరావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఇందులో భాగంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు పార్టీ బలోపేతానికి చేయవలసిన విధివిధానాల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈరన్న గౌడ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి పీఏసీ అధ్యక్షులు ధర్మాపురం గోపాల్ గజేంద్ర రెడ్డి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు?.

# డీజిల్,పెట్రోల్ ప్రజలకు వేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్న పెట్రోల్ బంకుల పై తనిఖీలు చేసి,చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 26**

ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న కొన్ని పెట్రోల్ బంకులు యజమానులు రేట్లు పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు డీజిల్,పెట్రోల్ వెయ్యకుండా ప్రజలకు కృత్రిమ కొరతను సృష్టిస్తున్న పెట్రోల్ బంకులపై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి ఇవ్వడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా సాగిస్తున్న యుద్ధం నేపథ్యంలో మొన్న గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం జరిగిందని,అయితే ప్రస్తుత యుద్ధ వాతావరణం దృష్టిలో ఉంచుకుని డీజిల్ ,పెట్రోల్ లను కూడా రేట్లు పెంచుతారని ముందస్తు ఆలోచనతో పెట్రోల్ బంక్ యజమానులు స్టాక్ పెట్టుకుని ప్రజలకు వేయకుండా కృత్రిమ కొరత ను సృష్టిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికే కొన్ని పెట్రోల్ బంకులు నో స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని కానీ ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా ఎందుకు క్లోజ్ చేశారో తెలుసుకోవడానికి పెట్రోల్ బంక్ వైపు కన్నెత్తి చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క ప్రభుత్వాలు డీజిల్,పెట్రోల్ ఎటువంటి కొరత లేదని చెప్తున్నప్పటికీ పెట్రోల్ బంక్ యజమానులు మాత్రం నో స్టాక్ బోర్డు పెట్టి కృత్రిమ కొరత సృష్టించడం చాలా దుర్మార్గమని ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు దున్నపోతు మీద వర్షం వచ్చే చందంగా వ్యవహరించడం సిగ్గుచేటు అని వారు తెలిపారు. మరో కొన్ని పెట్రోల్ బంకులో కేవలం పవర్ పెట్రోల్ మాత్రమే ఉందని జనరల్ పెట్రోల్ లేదనీ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని కాబట్టి గ్యాస్ సిలిండర్ ల పై విజిలెన్స్ అధికారులు ఏ విధంగా తనిఖీల పేరుతో రైడ్ చేశారో ఆ పద్ధతిలో పెట్రోల్ బంకులలో కూడా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్, నరసింహులు,ఎఐటియుసి నాయకులు తిమ్మ గురుడు, విజయేంద్ర,నరసింహారెడ్డి, ఎల్లప్ప,యోహాన, భీమన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneww9@gmail.com